




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు



సంపుటి : 11 సంచిక : 238 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు సోమవారం 5 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 238 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE MON 5 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## శ్రీ మహంకాళి అమ్మవారికి సారె సమర్పించిన మంత్రి నారా లోకేశ్

- కంఠంరాజ కొండూరు మహంకాళి ఆలయ పునఃప్రతిష్ట ఉత్సవానికి హాజరైన మంత్రి లోకేశ్
- అమ్మవారికి ప్రత్యేక పూజలు... పసుపు, కుంకుమ, గాజులు సమర్పణ
- విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర ఉపాలయాల సందర్శన
- బకింగ్‌హామ్ కాలువ పరిశీలన, గుర్రపు డెక్క తొలగింపునకు ఆదేశం



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నేడు మంగళగిరి నియోజకవర్గంలో పర్యటించారు. దుగ్గిరాల మండలం కంఠంరాజ కొండూరు గ్రామంలోని శ్రీ మహంకాళీ అమ్మవారి దేవస్థానం పునఃప్రతిష్ట మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చేరుకున్న మంత్రి లోకేశ్ కు ఆలయ అధికారులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ తొలుత అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, సారెను సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు మంత్రికి వేద ఆశీర్వచనాలు అందించి, జ్ఞాపికను బహూకరించారు. ఆలయ ప్రాంగణంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉపాలయాలను కూడా మంత్రి సందర్శించి, అక్కడ ప్రత్యేక పూజలు జరిపారు. మంత్రి రాక సందర్భంగా పెద్ద సంఖ్యలో స్థానిక

వివరాలు 2లో..

## ఏపీలో అకాల వర్ష బీభత్సం...

# ఇద్దరు మృతి







- ఆదివారం ఏపీలో పలుచోట్ల భారీ వర్షాలు, ఈదురుగాలులు
- బాపట్ల జిల్లాలో వేర్వేరు చోట్ల పిడుగుపాటుకు ఇద్దరి మృతి
- విజయవాడ, తిరుపతి సహా అనేక ప్రాంతాల్లో జనజీవనం అస్తవ్యస్తం
- కృష్ణా జిల్లాలో వరి, మొక్కజొన్న, అరటి పంటలకు తీవ్ర నష్టం
- మే 7 వరకు కోస్తా, రాయలసీమలో వర్షాలు కొనసాగుతాయని ఐఎండీ హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో ఆదివారం అకాల వర్షాలు బీభత్సం సృష్టించాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఈదురుగా లులతో కూడిన కుండపోత వర్షం కురవడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా బాపట్ల జిల్లాలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

**పిడుగుపాటుకు ఇద్దరి బలి**

బాపట్ల జిల్లాలో వేర్వేరు ప్రాంతాల్లో పిడుగుపాటుకు గురై ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు అధికారులు ధృవీకరించారు. ఆకస్మిక వర్షం, ఉరుములతో పాటు పిడుగులు పడటంతో ఈ విషాద ఘటనలు చోటుచేసు కున్నాయి. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

**విజయవాడ, తిరుపతి అతలాకుతలం**

భారీ వర్షం కారణంగా విజయవాడ నగరం అతలాకుతలమైంది. మొఘల్‌రాజపురం, పటమట వంటి అనేక ప్రాంతాల్లో రోడ్లు జలమయమయ్యాయి. పండిట్ నెహ్రూ బస్ స్టాండ్‌లోకి వరద నీరు చేరడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. లోతట్టు ప్రాంతాలు నీట మునిగి, వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డును అధికారులు ముందుజాగ్రత్త చర్యగా మూసివేశారు. పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లోనూ భారీ వర్షం కురిసింది. బలమైన గాలులకు చెట్లు విరిగిపడి, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. పలుచోట్ల ట్రాఫిక్ నిలిచిపోయింది.



ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుపతిలోనూ భారీ వర్షం, ఈదురుగాలులు విధ్వంసం సృష్టించాయి. పట్టణంలోని అనేక లోతట్టు ప్రాంతాలు, రోడ్లు నీట మునిగాయి. బలమైన గాలులకు చెట్లు, హోర్డింగ్‌లు కూలిపోయాయి.

**పంటలకు తీవ్ర నష్టం**

అకాల వర్షాల కారణంగా కృష్ణా జిల్లాలో పంటలకు అపార నష్టం వాటిల్లింది. ముఖ్యంగా వరి, మొక్కజొన్న, అరటి పంటలు దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు. కోతకు సిద్ధంగా ఉన్న పంట నీటిపాలవడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, ఏలూరు, కోనసీమ జిల్లాల్లోనూ

వివరాలు 2లో..

## ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు.. ఐదుగురి మృతి



**పెన్ పవర్ డెస్క్:** ప్రకాశం జిల్లాలో దాదాపు ఒకే సమయంలో మూడు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ఘటనల్లో ఐదుగురు మృతి చెందారు. ఒంగోలు మండలం కొప్పోలు సమీపంలో కోడిగుడ్ల లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడి ముగ్గురు మృతి చెందారు. మృతులను నెల్లూరు జిల్లా గుడిపల్లిపాడుకు చెందిన రమణయ్య (60), బాబు (45), నాగేంద్ర (25)గా గుర్తించారు. బోల్తాపడిన లారీని మరో లారీ ఢీకొనడంతో పలువురికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో జాతీయ రహదారిపై

వివరాలు 2లో..

## జమ్మూకశ్మీర్ లో లోయలో పడిన సైనిక వాహనం.. ముగ్గురు జవాన్ల మృతి



- జమ్మూ కశ్మీర్ రాంబన్ జిల్లాలో ప్రమాదం
- అదుపుతప్పి 700 అడుగుల లోయలో పడిన ట్రక్కు
- ఘటనలో ముగ్గురు సైనిక సిబ్బంది అక్కడికక్కడే మృతి
- జాతీయ రహదారి 44పై బ్యాటరీ చష్మా వద్ద దుర్ఘటన

**పెన్ పవర్ డెస్క్:**జమ్మూ కశ్మీర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ముగ్గురు సైనిక సిబ్బంది ప్రయాణిస్తున్న ఆర్మీ వాహ నం అదుపుతప్పి లోతైన లోయలో పడిపోవడంతో వారు దుర్మరణం పాలయ్యారు. ఈ దుర్ఘటన రాంబన్ జిల్లాలో ఆదివారం ఉదయం జరిగింది.

వివరాలు 2లో..

## లవ్ జిహాద్ కు పాల్పడేవాళ్లను గుండెల్లోకి గురిపెట్టి కాల్చాలి

- లవ్ జిహాద్' చేస్తే బహిరంగంగా కాల్చివేయాలన్న మంత్రి విశ్వాస్ సారంగ్
- లవ్ జిహాద్' నిందితులకు జీవించే హక్కు లేదని వ్యాఖ్యలు
- వారు భూమికి భారమని వెల్లడి



**పెన్ పవర్ డెస్క్:**లవ్ జిహాద్', మైనర్ బాలికలపై అత్యాచా రాలు వంటి నేరాలకు పాల్పడే వారిని బహిరంగంగా కాల్చి చంపాలని మధ్యప్రదేశ్ క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ మంత్రి విశ్వాస్ సారంగ్ సంచలన వ్యా ఖ్యలు చేశారు. రేప్ కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తి పోలీసుల కాల్పుల్లో గాయపడిన ఘటన జరిగిన మరుసటి రోజే మంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అంతకుముందు రోజు, అత్యాచారం, బ్లాక్‌మెయిల్ కేసులో నిందితుడైన ఫర్హాన్ ఖాన్ అనే వ్యక్తి పోలీసు కస్టడీ నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో ఓ పోలీస్ అధికారి నుంచి తుపాకీ

వివరాలు 2లో..

## ప్రధాని మోదీతో సమావేశమైన ఎయిర్ చీఫ్ మార్షల్

- ప్రధానితో భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ
- ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో సమావేశం
- ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం

**పెన్ పవర్ డెస్క్:** ప్రధాని నరేంద్ర మోదీతో భారత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్‌ప్రీత్ సింగ్ భేటీ అయ్యారు. ఢిల్లీలోని ప్రధానమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో

వివరాలు 2లో..



## ఏకంగా 15 గంటల పాటు ప్రెస్ మీట్... మాల్దీవుల అధ్యక్షుడి ప్రపంచ రికార్డ్

- శనివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం సందర్భంగా ముయిజ్జు ప్రెస్ మీట్
- గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేరిట రికార్డు
- 2019లో 14 గంటల పాటు విలేకరులతో సమావేశమైన జెలెన్ స్కీ
- ఇప్పుడా రికార్డును బ ద్దలు కొట్టిన మాల్దీవుల అధ్యక్షుడు

**పెన్ పవర్ డెస్క్:** ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ విలేక రుల సమావేశం నిర్వహించిన దేశాధి నేతగా మాల్దీవుల అధ్యక్షుడు మొహ మ్మద్ ముయిజ్జు సరికొత్త రికార్డు సృష్టిం చారు. శనివారం జరిగిన ఈ మారథాన్ సమావేశం దాదాపు 15 గంటల పాటు నిర్విరామంగా కొనసాగింది.

వివరాలు 2లో..



## గుంటూరులోని ఓ లేడీస్ హాస్టల్ బాత్రూంలో సీసీ కెమెరాల కలకలం!

- శ్రీనివాస లేడీస్ హాస్టల్ లో బాత్రూంల వద్ద సీసీ కెమెరాలు ఉన్నాయని విద్యార్థినుల అనుమానం
- రాత్రి వేళల్లో బయటి వ్యక్తులు వస్తున్నారని, భద్రత లేదని ఆరోపణ
- అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



**పెన్ పవర్ డెస్క్:**గుంటూరు బ్రాడీపేటలో ఉన్న శ్రీనివాస లేడీస్ హాస్టల్‌లో సీసీ కెమెరాల వ్యవహారం కలకలం సృష్టించింది. హాస్టల్‌లోని బాత్రూంల వద్ద రహస్యంగా కెమెరాలు అమర్చారని కొందరు విద్యార్థినులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామంపై వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమకు హాస్టల్‌లో భద్రత కరువైందని, రాత్రి సమయాల్లో హాస్టల్ ప్రాంగణంలోకి బయటి వ్యక్తులు కూడా వస్తున్నారని విద్యార్థినులు ఆరోపిస్తున్నారు. తమ గోప్యతకు భంగం కలిగేలా బాత్రూంల వద్ద కెమెరాలు

వివరాలు 2లో..

## జగన్ హెలికాప్టర్ ఘటన... 10 మంది వైసీపీ కార్యకర్తల అరెస్ట్



**పెన్ పవర్ డెస్క్:**మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ గత నెల శ్రీ సత్యసాయి జిల్లా పర్యటన సందర్భంగా చోటుచేసుకున్న హెలికాప్టర్ ధ్వంసం ఘటనకు సంబంధించి 10 మంది వైసీపీ కార్యకర్తలను పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఒక స్థానిక వైసీపీ ప్రజాప్రతినిధి కూడా ఉన్నట్లు సమాచారం.పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులకు ధర్మవరం ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారిని మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచనున్నారు. ఏప్రిల్ 8న శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలంలో ఈ ఘటన జరిగింది. హత్యకు గురైన పార్టీకి చెందిన బీసీ నేత కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ పాపిరెడ్డిపల్లి గ్రామానికి హెలికాప్టర్‌లో వెళ్లారు. ఆ సమయంలో హెలిప్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను తోసుకుని కొందరు

వివరాలు 2లో..

- గత నెల 9న పాపిరెడ్డిపల్లి వచ్చిన జగన్
- జగన్ హెలికాప్టర్ వద్దకు దూసుకువచ్చిన కార్యకర్తలు
- హెలికాప్టర్ ధ్వంసం!
- సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించినట్లు పోలీసుల వెల్లడి

## ఎడిటర్ వ్యూ

## జగన్ కు కష్టాలు మొదలు.. అన్ని రకాలుగా సిద్ధం చేస్తున్నారటగా?

వైసీపీ అధినేత జగన్ కు ఇప్పుడు కష్టాలు మొదలవుతాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తి కావస్తుండటంతో ఇక జగన్ ను అన్ని రకాలుగా అష్ఫదిగ్భంధనం చేసే పనిలో ఉన్నారు. ఎటూ కదలకుండా కేసులు జగన్ ను చుట్టుముట్టే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. టీడీపీ కార్యకర్తలు ఎప్పటి నుంచో జగన్ అరెస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. తమ అధినేత చంద్రబాబును నాడు స్కిల్ డెవెలప్ మెంట్ స్కామ్ కేసులో అరెస్ట్ చేసి యాభై రెండు రోజుల పాటు రాజమండ్రి జైలులో ఉంచిన ఘటనను నేటికీ మరిచిపోలేకపోతున్నారు. చిన్నా చితాకా నాయకులను అరెస్ట్ చేసినప్పటికీ, వివిధ కేసులను నమోదు చేసినప్పటికీ వారు శాంతించడం లేదు.

**పెద్ద చేపను పట్టుకోవాలంటూ...**

అసలు పెద్ద చేపను పట్టుకోవాలంటూ సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లు ఫైర్ అవుతున్నారు. దీంతో ఒక్కొక్క కేసు కూడా జగన్ మెడకు చుట్టుకునే అవకాశాలున్నాయి. మద్యం స్కామ్ కేసులో కీలక నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు జగన్ పై కేసులు నమోదు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన రాజ్ కసిరెడ్డి ఇచ్చిన వాంగ్మూలంతో పాటు కస్టడీలో ఆయన చెప్పిన విషయాలతో జగన్ పై కేసు నమోదు చేయడానికి సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే ఆషామాషీగా కాకుండా పక్కా ఆధారాలతో కేసులు నమోదు చేయాలని పై నుంచి ఆదేశాలు ఉండటంతో అన్నీ ఆధారాలను తీసుకున్న తర్వాత కేసు నమోదు చేసే అవకాశముంది.

**వరస కేసులతో...**

మరొకవైపు గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఇసుక దందాపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇసుకతో పాటు పక్కా ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలను కూడా బయటకు తీస్తున్నారు. ఇక విశాఖపట్నంలో పలు చోట్ల భూకబ్జాలకు పాల్పడిన విషయాలపై కూడా కేసులు నమోదయ్యే అవకాశాలున్నాయి. వీటన్నింటికీ సూత్రధారి జగన్ అని పోలీసు వర్గాలు అనుమానిస్తున్నాయి. జగన్ ను అరెస్ట్ చేయాలంటే ఒక్క కేసుతో సరిపెట్టడం కంటే వరస కేసులు నమోదు చేస్తూ జైలులో నుంచి బయటకు రానివ్వకుండా చేయాలన్న ఆలోచనలో ఉండి అన్ని కేసులను కూలంకషంగా శోధించి అందుకు సంబంధించిన ఆధారాలను పకడ్బందీగా సేకరిస్తున్న పోలీసులు త్వరలోనే కేసు నమోదు చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్నట్లు తెలిసింది.

**అందుకే ఇన్ ఛార్జుల సమావేశంలో...**

రాజధాని అమరావతి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే వరకూ వేచి ఉన్న పోలీసులు ఇప్పుడు కేసుల విషయంలో మరింత వేగం పెంచారు. లిక్కర్ స్కామ్ తో పాటు శాండ్ స్కామ్, బియ్యం అక్రమ రవాణా, భూ కబ్జాలు ఇలా అన్ని వైపుల నుంచి కార్నర్ చేసేలా నరుక్కుంటూ వస్తున్నారు. జగన్ కు కూడా ఈ సంకేతాలు అందడంతోనే ఇటీవల జరిగిన జిల్లా ఇన్ ఛార్జి సమావేశాల్లో ఫ్రీ హ్యాండ్ ఇచ్చారంటున్నారు. వారి ముందు క్యాలెండర్ కూడా పెట్టారంటున్నారు. బూత్ లెవెల్ లో నియామకాలు చేపట్టేందుకు కూడా డెడ్ లైన్ పెట్టారని, తాను బయట ఉండే అవకాశంలేదని తెలుసుకుని జగన్ ఈ రకమైన డెసిషన్ తీసుకున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# జగన్ హెలికాప్టర్ ఘటన...
# 10 మంది వైసీపీ కార్యకర్తల అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

కార్యకర్తలు హెలికాప్టర్ వద్దకు దూసుకువచ్చారు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో హెలికాప్టర్ విండ్‌షీల్డ్ (ముందు అద్దం) దెబ్బతిన్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ పరిణామంతో జగన్ తన పర్యటనను ముగించుకుని రోడ్డు మార్గంలో బెంగళూరుకు తిరిగి వెళ్లాల్సి వచ్చింది. ఈ ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించి మొత్తం 19 మందిని గుర్తించినట్లు తెలిపారు. వీరిలో 10 మందిని అరెస్ట్ చేయగా, మిగిలిన వారి కోసం బెంగళూరు, విజయవాడ, హైదరాబాద్‌లకు ప్రత్యేక పోలీసు బృందాలను పంపినట్లు వెల్లడించారు. ఘటనపై లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు, హెలికాప్టర్ పైలట్, కో–పైలట్‌లను ఏప్రిల్ 16న విచారణకు పిలిపించి వారి వాంగ్మూలాలను నమోదు చేశారు. హెలికాప్టర్ ప్రయాణానికి సురక్షితం కానప్పుడు తిరిగి ఎలా వెళ్లారని వారిని ప్రశ్నించినట్లు సమాచారం. కర్ణాటకకు చెందిన ఓ ప్రైవేట్ సంస్థకు చెందిన ఈ హెలికాప్టర్ అద్దం నిజంగా పగిలిందా అనే దానిపై పోలీసులకు ముందు నుంచి కొన్ని సందేహాలున్నట్లు తెలిసింది.

**వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు తప్పుడు కేసులు: శివశంకర్ రెడ్డి**

మరోవైపు, జెడ్–ప్లస్ కేటగిరి భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రికి సరైన భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఆ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే తమ పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమంగా అరెస్టులు చేస్తున్నారని వైసీపీ తీవ్రంగా ఆరోపించింది. వైసీపీ అధికార ప్రతినిధి పుట్టా శివ శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.

రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి, ఆయన సోదరుడిపై తప్పుడు అభియోగాలతో కేసులు నమోదు చేశారని, వారి అనుచరులను విచక్షణారహితంగా అరెస్ట్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "హెలికాప్టర్ దెబ్బతిని జగన్ రోడ్డు మార్గంలో వెళ్లాల్సి వచ్చినప్పుడే పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. దాన్ని కప్పిపుచ్చుకునేందుకే ప్రకాశ్ రెడ్డి, ఆయన సోదరుడు జనాలను రెచ్చగొట్టారంటూ తప్పుడు కేసులు పెట్టారు. ఇప్పుడు రాప్తాడు నియోజకవర్గంలో ఆయన అనుచరులను అదుపులోకి తీసుకుంటున్నారు" అని శివ శంకర్ రెడ్డి అన్నారు.

## ప్రధాని మోదీతో సమావేశమైన ఎయిర్ చీఫ్ మార్షల్

- మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక, ఉగ్రదాడి అనంతరం దాయాది దేశాన్ని భారత్ అన్ని వైపుల నుంచి దిగ్బంధనం చేస్తున్న విషయం తెలిసిందే. విడతల వారీగా తీసుకుంటున్న పలు నిర్ణయాలతో పాక్‌ను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. దీంతో భారత్ ఎప్పుడు దాడి చేస్తోందనని పాక్ వణికిపోతోంది. మరోవైపు, భారత్ చర్యలపై ప్రధాని మోదీ వరుసగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా భారత్ ఎయిర్ చీఫ్ మార్షల్‌తో భేటీ అయ్యారు. శనివారం నాడు నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కే త్రిపాఠితో కూడా మోదీ సమావేశమైన విషయం తెలిసిందే.

అలాగే ఉగ్రదాడి నేపథ్యంలోనే భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ భేటీ కూడా జరిగింది. ఉగ్రవాదులపై చర్యలు తీసుకునేందుకు త్రివిధ దళాలకు ఈ భేటీలో కేంద్రం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఇక శుక్రవారం నాడు యుద్ధ సన్నద్ధతలో భాగంగా ఉత్తరప్రదేశ్‌లోని గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై వాయుసేన యుద్ధ విమానాల ల్యాండింగ్, టేకాఫ్ విన్యాసాలను నిర్వహించింది.

## గుంటూరులోని ఓ లేడీస్ హాస్టల్ బాత్రూంలో సీసీ కెమెరాల కలకలం!

- మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేశారనే అనుమానంతో పాటు, రాత్రిపూట అపరిచిత వ్యక్తుల సంచారం తమను మరింత భయభ్రాంతులకు గురిచేస్తోందని వారు వాపోతున్నారు. ఈ సమస్యలపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ విద్యార్థినులు అరండల్‌పేట పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. హాస్టల్‌లో నెలకొన్న అభద్రతా భావాన్ని తమ ఫిర్యాదులో వారు స్పష్టంగా పేర్కొన్నారు. విద్యార్థినుల నుంచి ఫిర్యాదు స్వీకరించిన అరండల్‌పేట పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని విచారణ ప్రారంభించారు. ఆరోపణల నేపథ్యంలో హాస్టల్ యాజమాన్యాన్ని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. బాత్రూంల వద్ద నిజంగానే కెమెరాలు ఉన్నాయా? రాత్రి వేళల్లో బయటి వ్యక్తులు వస్తున్నారన్న ఆరోపణల్లో వాస్తవమెంత? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ సంఘటనతో హాస్టల్‌లోని ఇతర విద్యార్థినులు, వారి తల్లిదండ్రులలో ఆందోళన నెలకొంది

## లవ్ జిహాద్ కు పాల్పడేవాళ్లను గుండెల్లోకి గురిపెట్టి కాల్చాలి

- మొదటి పేజీ తరువాయి

లాక్కునే ప్రయత్నం చేయగా జరిగిన పెనుగులాటలో అతడి కాలికి బుల్లెట్ గాయమైంది. ప్రస్తుతం అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై స్పందిస్తూ మంత్రి సారంగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "వాళ్లు అతడిని కాలిలో ఎందుకు కాల్చారు? గుండెల్లో గురిపెట్టి కాల్చాల్సింది. అలాంటి వాళ్లకు జీవించే హక్కు లేదు" అని ఆయన అన్నారు. "లవ్ జిహాద్ వంటి నీచమైన పనులకు పాల్పడేవారికి, మైనర్ బాలికలపై అత్యాచారాలు చేసేవారికి ఈ దేశంలో లేదా రాష్ట్రంలో జీవించే హక్కు లేదు. వాళ్లు ఈ భూమికి భారం. ఇలాంటి దుండగులను క్షమించబోమని స్పష్టమైన సందేశం ఇవ్వాలి. వారిని బహిరంగంగా కాల్చి హతమార్చాలి" అని సారంగ్ వ్యాఖ్యానించారు.

## జమ్మూకశ్మీర్ లో లోయలో పడిన సైనిక వాహానం.. ముగ్గురు జవాన్ల మృతి

- మొదటి పేజీ తరువాయి

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జమ్మూ నుంచి శ్రీనగర్‌కు వెళుతున్న సైనిక కాన్వాయ్‌లోని ఒక ట్రక్కు, జాతీయ రహదారి 44పై ప్రయాణిస్తోంది. ఉదయం సుమారు 11:30 గంటల సమయంలో బ్యాటరీ చష్మా సమీపంలోకి రాగానే డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో ట్రక్కు రోడ్డు పక్కనే ఉన్న దాదాపు 700 అడుగుల లోతైన లోయలోకి దూసుకెళ్లింది. సమాచారం అందుకున్న వెంటనే సైన్యం, స్థానిక పోలీసులు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (%ాణ=ఖీ%) బృందాలు, స్థానిక వాలంటీర్లు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సంయుక్తంగా సహాయక చర్యలు చేపట్టారు. అయితే, లోయలో పడిన వాహనంలో ఉన్న ముగ్గురు సైనికులు అప్పటికే మరణించినట్లు గుర్తించారు. ప్రమాద తీవ్రతకు వాహనం పూర్తిగా నుజ్జునుజ్జయినట్లు అధికారులు తెలిపారు.

మరణించిన వారిని సిపాయిలు అమిత్ కుమార్, సుజీత్ కుమార్, మన్ బహదూర్‌గా గుర్తించారు. వారి మృతదేహాలను లోయ నుంచి వెలికితీసే ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో జమ్మూ కశ్మీర్‌లోని ఈ ప్రాంతంలో ఇలాంటి ప్రమాదాలు జరగడం ఆందోళన కలిగిస్తోంది. గత మార్చి నెలలో కూడా రాంబన్, రియాసి జిల్లాల్లో వేర్వేరు ఘటనల్లో వాహనాలు లోయల్లో పడి పలువురు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## శ్రీ మహంకాళి అమ్మవారికి సారె సమర్పించిన మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు, భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనూరాధ, పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల టీడీపీ మండల అధ్యక్షురాలు కేసమనేని అనిత తదితరులు పాల్గొన్నారు. ఆలయ కార్యక్రమాన్ని ముగించుకుని మంగళగిరికి తిరుగు పయనమైన మంత్రి లోకేశ్, మార్గమధ్యంలో కాజ–చినవడ్లపూడి మధ్య ఉన్న బకింగ్‌హాం కాలువను పరిశీలించారు. కాలువలో గుర్రపు డెక్క భారీగా పేరుకుపోయి ఉండటాన్ని ఆయన గమనించారు. త్వరలో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో, రైతులకు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు తక్షణమే గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు.

## ఏపీలో అకాల వర్ష బీభత్సం... ఇద్దరు మృతి

- మొదటి పేజీ తరువాయి

వర్షాలు, గాలుల కారణంగా చెట్లు, విద్యుత్ టవర్లు దెబ్బతిన్నాయి.

**అధికారులు అప్రమత్తం**

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. లక్ష్మీశ వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. కూలిన చెట్లను తొలగించి, నిలిచిన నీటిని బయటకు పంపేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు, రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి కె. పార్థసారథి ఆదివారం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితిని సమీక్షించారు. అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, తాగునీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా చూడాలని సూచించారు. నూజివీడు నియోజకవర్గంలో మామిడి, ఇతర ఉద్యాన పంటలకు జరిగిన నష్టంపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు.

**వాతావరణ శాఖ హెచ్చరిక**

రానున్న మూడు రోజుల పాటు (మే 7 వరకు) ఉత్తర, దక్షిణ కోస్తా ఆంధ్ర, యానాం, రాయలసీమ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో పాటు బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం (ఐఎండీ) హెచ్చరించింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలతో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షాలు కొంత ఉపశమనం కలిగించినప్పటికీ, ఆస్తి, పంట నష్టం ఆందోళన కలిగిస్తోంది.

## ప్రకాశం జిల్లాలో రోడ్డు ప్రమాదాలు.. ఐదుగురి మృతి

- మొదటి పేజీ తరువాయి

ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆ ట్రాఫిక్‌లో ఆగి ఉన్న కారును వెనక నుంచి మరో లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా.. అందులో ప్రయాణిస్తున్న పావని (25), కౌశిక్(14) మృతి చెందారు. వీరు గుంటూరు జిల్లా నుంచి తిరుమలకు వెళ్తున్నట్లుగా గుర్తించారు.

## ఏకంగా 15 గంటల పాటు ప్రెస్ మీట్... మాల్దీవుల అధ్యక్షుడి ప్రపంచ రికార్డ్

- మొదటి పేజీ తరువాయి

ఈ అరుదైన ఘనత సాధించిన తొలి ప్రపంచ నేతగా ఆయన నిలిచారు. శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశం, మధ్యలో ప్రార్థనల కోసం స్వల్ప విరామాలు మినహా ఏకధాటిగా సాగిందని అధ్యక్ష కార్యాలయ వర్గాలు తెలిపాయి. మొత్తం 14 గంటల 54 నిమిషాల పాటు అధ్యక్షుడు ముయిజ్జు విలేకరులతో మాట్లాడారని వారు పేర్కొన్నారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సుదీర్ఘ సమయంలో ఎక్కువ భాగం అధ్యక్షుడు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు ఓపికగా సమాధానాలు ఇచ్చారని అధికారిక వర్గాలు వివరించాయి. ఈ మారథాన్ ప్రెస్ కాన్ఫరెన్స్‌తో, గతంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ పేరిట ఉన్న రికార్డును ముయిజ్జు అధిగమించినట్లు మాల్దీవుల అధ్యక్ష కార్యాలయం అధికారికంగా ప్రకటించింది. 2019 అక్టోబర్‌లో జెలెన్‌స్కీ ఏకంగా 14 గంటల పాటు విలేకరులతో సమావేశమై అప్పటి ప్రపంచ రికార్డును నెలకొల్పారు. ఇప్పుడు ముయిజ్జు ఆ రికార్డును తిరగరాశారు.

మాల్దీవుల అధ్యక్షులు ఇలాంటి వినూత్న కార్యక్రమాలతో ప్రపంచ దృష్టిని ఆకర్షించడం ఇదే మొదటిసారి కాదు. 2009లో అప్పటి అధ్యక్షుడు మొహమ్మద్ నషీద్, గ్లోబల్ వార్మింగ్ వల్ల సముద్ర మట్టాలు పెరిగి తమ దేశానికి పొంచి ఉన్న ముప్పును ప్రపంచానికి తెలియజేసేందుకు హిందూ మహాసముద్రం అడుగున మంత్రివర్గ సమావేశం నిర్వహించి సంచలనం సృష్టించారు. తాజాగా ముయిజ్జు సుదీర్ఘ ప్రెస్ మీట్‌తో మరోసారి మాల్దీవులు వార్తల్లో నిలిచాయి.

## హడలిపోతున్న దాయాది దేశం... భారత వాయుసేన దాడి చేస్తుందేమోనన్న పాక్ మంత్రి

పహల్గామ్ టెర్రర్ అటాక్ తర్వాత భారత్ తమపై ఏ క్షణంలో ప్రతీకార దాడులు చేస్తుందోనన్న భయం పాకిస్థాన్ నేతల్లో కనిపిస్తోంది. గత కొన్నిరోజులుగా పాక్ మంత్రులు, మాజీ మంత్రులు, ఇతర నేతలు చేస్తున్న వ్యాఖ్యలే అందుకు నిదర్శనం. భారత్ తమపై 36 గంటల్లో దాడి చేయనుందంటూ కొద్ది రోజుల క్రితం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్, తాజాగా మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేశారు. ఆ గడువు ముగిసి నాలుగు రోజులు గడిచినా భారత్ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో, ఆయన ఇప్పుడు కొత్త వాదనలను తెరపైకి తెచ్చారు. భారత్ వాయుసేన తమపై దాడి చేసే అవకాశాలున్నాయని తాజాగా అంచనా వేశారు. పాకిస్థాన్‌కు చెందిన ఏఆర్‌వై న్యూస్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్ ఈ వ్యాఖ్యలు చేశారు. తమ గగనతలంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన భారత రఫేల్ యుద్ధ విమానాలను తమ వాయుసేన విజయవంతంగా అడ్డుకుందని చెప్పుకొచ్చారు. అయితే, ఈ ఘటన ఎప్పుడు, ఎక్కడ జరిగిందనే వివరాలను ఆయన వెల్లడించలేదు. మరోవైపు, జియో న్యూస్ ఛానెల్‌తో మాట్లాడుతూ ఖవాజా ఆసిఫ్ మరింత తీవ్ర స్వరంతో హెచ్చరికలు జారీ చేశారు. సింధు నదిపై భారత్ ఏదైనా నిర్మాణం చేపట్టడానికి ప్రయత్నిస్తే, దానిని దాడి చేసి కూల్చివేస్తామని ఆయన బెదిరించారు. భారత్ అలాంటి ప్రయత్నాలు చేయడమే దురాక్రమణగా పరిగణిస్తామని పేర్కొన్నారు. "దౌర్జన్యం అంటే కేవలం తూటాలు పేల్చడం మాత్రమే కాదు, నీటిని ఆపడం, మళ్లించడం వంటివి కూడా దౌర్జన్యమే. అదే జరిగితే పాకిస్థాన్ ఆకలి చావులను చూడాల్సి వస్తుంది. వారు (భారత్) ఏదైనా నిర్మాణానికి ప్రయత్నిస్తే, పాక్ దానిని కూల్చేస్తుంది" అంటూ ఆసిఫ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

కాలక్రమేణా భారత్‌తో ఘర్షణలు పెరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని, తగ్గే సూచనలు కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను చక్కదిద్దేందుకు పలు దేశాలు ప్రయత్నాలు చేస్తున్నాయని కూడా ఆయన తెలిపారు.

పెన్ పవర్
ప్రకాశం









# జిల్లాలో ప్రశాంతంగా నీట్ పరీక్ష

**– 1428 మంది హాజరు**

**– పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ, జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్**

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 04**

జిల్లాలో ఆదివారం జరిగిన నీట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఒంగోలులోని డిఆర్ఆర్ఎం మునిసిపల్ హై స్కూల్, జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయము, దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కాలేజీలలో ఈ పరీక్షలు జరిగాయి. మొత్తం 1473 మంది అభ్యర్థులకుగాను 1428 మంది పరీక్షలకు హాజరైనట్లు పరీక్షల నిర్వహణ సిటీ కోఆర్డినేటర్ మనీష్ తెలిపారు. పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యము కలుగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు, భద్రతాపరమైన చర్యలు చేపట్టారు. డి.ఆర్.ఆర్.ఎం. మునిసిపల్ హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ తనిఖీ చేసి సదుపాయాలు, చెకింగ్, భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.





# ఒంగోలు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**– 6 గురు దుర్మరణం**

**– ప్రమాద స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్**

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 04**

ఒంగోలు నగర సమీపంలోని ఎన్ హెచ్ 16 నేషనల్ హైవే కొప్పోలు ఫ్లైఓవర్ బ్రిడ్జి ఒంగోలు నుండి నెల్లూరు వైపు వెళ్ళు మార్గంలో ఆదివారం ఉదయం సుమారు 4.50 నిమిషాలకు జరిగిన మూడు వేరువేరు రోడ్డు ప్రమాదాల్లో 6 గురు మరణించారు. ఈ దుర్ఘటన జరిగిన వెంటనే జిల్లా ఎస్పీ స్వయంగా సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ ప్రమాదం చాలా దురదృష్టకరమని, మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియ చేశారు. ప్రమాదం జరిగిన తీరు, కారణాలను పరిస్థితిని నిశితంగా సమీక్షించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి సమగ్ర విచారణ జరుపుతున్నామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఉప రవాణా కమిషనర్ ఆర్ సుశీల ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కొప్పోలు నేషనల్ హైవే మీద ఆగి ఉన్న లారీని వెనుక వస్తున్న కోడిగుడ్ల లారీ ఢీకొనటంతో లారీ తిరగబడిన ప్రమాదంలో ముగ్గురు మరణించారు. అదే మార్గంలో సుమారు 500 మీటర్ సమీపంలో ఆగి వున్న కారు, ట్రాక్టర్ ను అదే మార్గం వైపు నుండి వెళ్తున్న లారీ రెండిటిని ఢీకొనగా ఎటువంటి ప్రమాదం జరుగులేదు. సుమారు 500 మీటర్ల సమీపంలో అదే మార్గంలో ఆగి ఉన్న కారును నెల్లూరు వైపు వెళ్తున్న కారును వెనుక ఉన్న లారీ బలంగా ఢీకొనటంతో ఇద్దరు మరణించగా ఒకరికి తీవ్రమైన రక్త గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని అంబులెన్స్ లో ఒంగోలు రిమ్స్, సంఘమిత్ర హాస్పిటల్ కి పంపటం జరిగింది. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పోలీస్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు ఘటనా



స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టామన్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడానికి చర్యలు తీసుకున్నామని, వాహనదారులు ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను తప్పకుండా పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలను అరికట్టడానికి జిల్లా పోలీసులు అన్ని చర్యలు తీసుకుంటున్నారని, రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి లోపాలను అన్ని శాఖల సమన్వయంతో సరిదిద్దుతామని, రోడ్డు భద్రతా ప్రమాణాలపై వాహనదారులకు, ప్రజలకు తరచూ అవగాహన





కార్యక్రమాలను నిర్వహించి ప్రమాదాలకు అడ్డుకట్ట వేస్తామని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, గిద్దలూరు సిఐ సురేష్, నేషనల్ హైవే అధికారులు, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆశయం

**గ్రామాలలోని సమస్యలను తెలియజేసి వాటి పరిష్కారానికి సహకరించాలి.**

**వ్యక్తిగత సమస్యలకు గ్రామ సమిష్టి సమస్యలకు ముడి పెట్టవద్దు.**

**కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉండాలి.**

**స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలి.**

**గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు నియోజకవర్గ టిడిపి నేత ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి.**









**కొమరోలు పెన్ పవర్ మే 4**

గ్రామాలు అన్ని విధాలు అభివృద్ధి చెంది సర్వతోముఖాభివృద్ధి సాధించాలన్నదే గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రధాన ఆశయమని ,గిద్దలూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కొమరోలు లోని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి నివాస ప్రాంగణంలో కొమరోలు గ్రామపంచాయతీ పరిధిలోని కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ అధ్యక్షత వహించగా, ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి, ముత్తుముల సంజీవరెడ్డి ,కొమరోలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆ సందర్భంగా నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని, తద్వారా ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో జీవించాలన్నదే తమ ఆశయమని పేర్కొన్నారు. 2014 నుంచి 19 మధ్యకాలంలో కొమరోలు మండలం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కృషితో అని రంగాలలో అభివృద్ధి సాధించిందని ,ముఖ్యంగా సిమెంట్ రోడ్లకు ప్రాధాన్యత ఇచ్చామని అన్ని గ్రామాలలో వీధివీసిన సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసిన ఘనత తమదేనని అన్నారు. చెరువుల అభివృద్ధి తోపాటు కొమరోలులో అండర్ డ్రైనేజీ వ్యవస్థకు రూపకల్పన చేశామన్నారు ,బీసీ భవనం, మినీ స్టేడియం, షాది ఖానా తదితర వాటిని మంజూరు చేయించి పనులు కూడా దాదాపుగా పూర్తి చేయించామన్నారు. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం తాము చేపట్టని రకాల పనులను నిలిపివేసిందని అన్నారు .గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని ఆయన చెప్పారు. ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త తన మండలాన్ని తన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలనే ఆశయంతో ముందుకు రావాలని కోరారు. వ్యక్తిగత సమస్యలకు గ్రామాల సమస్యలకు ముడి పెట్టవద్దని అలా జరిగితే ప్రజలలో పార్టీపట్ల గౌరవం సన్నగిల్లుతుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము అన్నివేళలా సహకరిస్తామని యెలాంటి సమస్య ఉత్పన్నమైన తమను ఎప్పుడు ఏ సమయంలోనైనా కలిసి వివరించవచ్చని ఆయన కార్యకర్తలను ఆహ్వానించారు. కొమరోలు మండలం మనది అని, కొమరోలు గ్రామం మనది అని ,మన జన్మస్థలమని తాము మొదటినుంచి చెబుతూ వస్తున్నామని, అందువల్ల మొదట కొమరోలు గ్రామపంచాయతీకి ప్రాధాన్యత ఇచ్చి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ప్రతి కార్యకర్త కూడా తమ గ్రామం పై ,తమ జన్మస్థలంపై మక్కువ పెంచుకొని వాటి అభివృద్ధికి కృషి చేస్తూ తమకు సహకరించాలని ఆయన కోరారు .కొమరోలు మండలానికి మిషన్ భగీరథ పథకం కింద 94 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని ,అలాగే కొమరోలులో మరుగుదొడ్లు ఏర్పాటు 9 మరుగుదొడ్లు మంజూరయ్యాయి అన్నారు. వాటిని ఆర్టిసి బస్టాండ్ లో రెండు, పోలీస్ స్టేషన్కు వెళ్లె దారిలో ఒకటి, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఒకటి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఒకటి చొప్పున ఏర్పాటు చేయనున్నట్లుగా ఆయన తెలిపారు. కొమరోలు మండలం హైవే రోడ్డు పై ఉన్నందువల్ల తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందించాలన్న ఆశయంతో కొమరోలు లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 60 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని ప్రతిపాదనలు పంపించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అందరూ కలిసికట్టుగా ఉంటూ కూటమి బలపరిచిన అభ్యర్థులందరినీ గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని ఎంతగా అభివృద్ధి చేయగలిగితే పార్టీ అధిష్టానం ,ప్రభుత్వం తాము కోరినట్లుగా నిధులు మంజూరు చేస్తుందని ఆయన తెలిపారు .ఆ సందర్భంగా కొమరోలు గ్రామపంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలతో విడివిడిగా సమావేశం నిర్వహించి వారి సమస్యలు అభిప్రాయాలను కృష్ణ కిషోర్ రెడ్డి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు .ఆ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ ఖాదర్ ,గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గోడి ఓబుల్ రెడ్డి, డైరెక్టర్ షేక్ హసీనా, మండల టిడిపి కన్వీనర్ బిజ్జాల తిరుమలరెడ్డి, కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, మండల మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు అంబవరపు రామకృష్ణారెడ్డి, నాయకులు బండి వెంకటసుబ్బయ్య ,పులకుర్తి వెంకటేశ్వర్లు ,అంబారపు సుబ్రహ్మణ్యం ,చలి చీమల శ్రీనివాస చౌదరి ,మల్లికార్జున్ రెడ్డి, తుమ్మలపెంట వెంకటరమణ, డిష్ వెంకటేశ్వర్లు, అల్లినగరం మాజీ సర్పంచ్ వెంకటయ్య ,తోపాటు పలు గ్రామాలకు చెందిన టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నారాయణస్వామికి అభిషేకం, గోపూజ





**చంద్రశేఖరపురం,పెన్ పవర్ మే 4**

చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానంలో భక్తులు భక్తి శ్రద్ధలతో ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ నారాయణ స్వామి దేవస్థాన కార్య నిర్వహణాధికారి గిరి రాజు నరసింహ బాబు, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చిన్న ఆదినారాయణ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచా మృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్ విగ్రహ మూర్తికి, శ్రీదేవి భూదేవి సమేత విష్ణుమూర్తి ఉత్సవ మూర్తులకు పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి ప్రధాన అర్చకులు మంకాళ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం నిర్వహించారు. మేళ తాళాలు నడుమ దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి భక్తులు ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకులు భక్తులకు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, దేవస్థానంసిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## పొదిలిలో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**పొదిలి, పెన్ పవర్, మే 4**

పొదిలిలో ఆదివారం నాడు జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది పట్టణంలోని ఆలూరి కంటి వైద్యశాల వద్ద ఒంగోలుకు చెందిన రాయల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ శిబిరంలో మొత్తం 250 మంది కంటి రోగులను పరీక్షలు జరిపారు వారిలో 110 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని వైద్యులు తేల్చారు మిగతా వారిలో అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా ఒంగోలులోని తమ రాయల్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో ఆపరేషన్లు నిర్వహించి, వారికి తమ వాహనాల్లో ఇండ్ల వద్ద కూడా చేర్చగలమని కంటి వైద్య నిపుణురాలు ఎం నాగసుధామణి చెప్పారు సమాజ సేవలో భాగంగా తమ వంతు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా కంటి వైద్యురాలు నాగ సుధామణి చెప్పారు ఈ కార్యక్రమంలో పొదిలి ఆలూరి కంటి వైద్యశాల డాక్టర్ పి ఖాజావలి తోపాటు పలువురు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే చొరవతో పంచాయతీ కార్మికులకు బకాయి జీతాలు చెల్లింపులు

### గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుములకు ధన్యవాదములు

### బెస్తవారిపేట పంచాయతీ కార్మికులు



**గిద్దలూరు పెన్ పవర్ మే 4**

గిద్దలూరు పట్టణంలో శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డిని బెస్తవారిపేట పంచాయతీ కార్మికులు మర్యాపూర్వకంగా కలిసి శాలువా బుక్కే అందచేసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పంచాయతీ కార్మికులకు రావలసిన జీతాలు బకాయిలు ఉండగా ఆ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పంచాయతీ కార్మికులకు రావలసిన బకాయిలు మొత్తం చెల్లించాలని అధికారులను ఆదేశించగా, అధికారులు కార్మికులకు రావలసిన బకాయి జీతాలను మొత్తం వారికీ చెల్లించారు.. కార్మికులకు ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు చెల్లించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సందర్బంగా పంచాయతీ కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బుద్ధుల ప్రేమానంద్, పంచాయతీ వాటర్ సెక్షన్ సిబ్బంది ఎలక్ట్రిషన్ సిబ్బంది శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణస్వామిని దర్శించుకున్న సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 4**

చంద్రశేఖరపురం మండల పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామిని కోవిలంపాడు గ్రామ సర్పంచ్ షేక్ ఖాదర్ బీ బుజ్జి దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



# ప్లాస్టిక్ సంచులు వినియోగం అనర్ధదాయకం

## ప్లాస్టిక్ వల్ల పర్యావరణం దెబ్బతింటుంది



**గిద్దలూరు పెన్ పవర్ మే 4**

ప్లాస్టిక్ సంచుల వినియోగం వలన పర్యావరణం దెబ్బతింటుందని ,ఇది ప్రజారోగ్యం కు హానికలుగుతుందని , ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్లాస్టిక్ వినియోగం కు స్వస్తి పలకాలని మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శివా రెడ్డి పేర్కొన్నారు .ఆదివారం నాడు మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ గిద్దలూరు పట్టణంలో ప్లాస్టిక్ సంచులు వాడకూడదు దానివలన పర్యావరణం కలుషితం అయితుంది అని ప్రజలకు చెప్పి మానవతా స్వచ్ఛంద సేవ సభ్యులు బట్ట సంచులను పంచారు ఈ కార్యక్రమానికి మానవతా స్వచ్ఛంద సేవ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహనను కల్పించారు. ప్లాస్టిక్ వినియోగం అనర్ధదాయకమని పేర్కొన్నారు. కాకుండా వాడిన ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ ఇతరత్రా ప్లాస్టిక్ వ్యర్ధాలు డ్రైనేజీల్లో వేస్తుంటారని ఫలితంగా డ్రైనేజీల్లో ఇవి పేరుకుపోయి ఏకడినీరు కాలువల్లో నిలిచి పోయి దుర్వాసనలు వెదజల్లు తూ దోమలకు ఆలవాలమై , మనం వాటిభారినపడి రోగాల పాలౌతున్నామని వారు పేర్కొన్నారు. కాకుండా రోడ్లపై వేయటం వలన ఆవులు, ఇతర జంతుజాలం తిని మరనిస్తున్నాయని వారు వివరించారు. ప్లాస్టిక్ సంచుల్లో వేడి పదార్ధాలు తెస్తుండటం వలన అందులోని రసాయనాలు ఆపదార్ధాలో చేరి అనారోగ్య హేతుహులుగా మారుతున్నాయన్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థ దీనిపై ఒక ఉద్యమం లాచేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించి ప్రజలను ప్లాస్టిక్ వినియోగానికి దూరం చేయటమే లక్ష్యం అన్నారు.

# నాయీ బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వాహకుల కృషి అభినందనీయం

### - టీటీడీ బోర్డు సభ్యులు వైద్యం శాంతారామ్

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మే 04**



వేల రూపాయలు తీసుకుంటూ సరైన వధూవరులను సుముకూర్చలేని రోజులలో నాయి బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదిక ద్వారా వేల మంది జంటలను ఒక్కటి చేయటం జాతికే గర్వకారణం అని తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు వైద్యం శాంతారాం అన్నారు. ఒంగోలు నగరంలోని పద్మావతి ఫంక్షన్ హాల్ నందు నాయి బ్రాహ్మణ ఉచిత వివాహ ఐదవ పరిచయ వేదిక సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు ఆరు రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వచ్చి ఇక్కడ వివాహ పరిచయ వేదిక ద్వారా వధూవరులు తమ యొక్క బయోడేటాలను అందించి ఒక్కటి కావడం చేసే కృషికి అభినందనీయమని అన్నారు. గత నాలుగు సార్లు జరిగిన వివాహ పరిచయ వేదిక ద్వారా సుమారుగా మూడువేల మందికి పైగా నాయి బ్రాహ్మణ కుటుంబాలలో జంటలు ఒకటయ్యారని 5వ వివాహ పరిచయవేదిక కూడా సుమారు 1000 మంది వధూవరులకు సంబంధించిన బయోడేటాలు రావటం చాలా సంతోషమని తెలిపారు. ప్రకాశం జిల్లా నాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక ద్వారా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమాలు ప్రారంభించిన రెండు మాసాలలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాలలో ఉన్నటువంటి నాయి బ్రాహ్మణ కులంలో చదువుకొని ఉద్యోగం చేసుకుంటూ లేక వివిధ వృత్తులు చేసుకుంటూ ఉంటున్నటువంటి యువతీ యువకులను ఒక్క దగ్గరకు తీసుకొచ్చి వివాహ సంబంధాలను కుటుంబ బంధాలుగా చేస్తున్న ప్రకాశం జిల్లా నాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. ఇలాంటి వేదికలు ఎన్నో జరుపుకోవాలని నాయి బ్రాహ్మణుల్లో ఒక ఆదర్శంగా నిలవాలని అవసరం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం గణపతి దేవస్థానం ఈవో పెంచుల కిషోర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పుటూరి బాల గురుస్వామి, డాక్టర్ వెంకటరమణ, కే వీరాంజనేయులు, నాయి బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక కన్వీనర్ రాఘవ, పోతకమూరి మధుబాబు, గుంటూరు ఆదియ, గుంటూరు రాంబాబు, పెళ్లూరు చిన్న వెంకటేశ్వర్లు, నిడమానూరు రమేష్, అన్నవరపు వెంకటేశ్వర్లు, నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంఘం, నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంటూరు ఎమ్మెల్యేను కలసిన కరిముల్లా బేగ్



**పొదిలి, పెన్ పవర్, మే 4**

గుంటూరు ఒకటవ నియోజకవర్గ శాసనసభ్యులు ఎస్ నజీర్ అహ్మద్ ను ఆదివారం నాడు హబీబుల్లా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కరిముల్లా బేగ్ కలుసుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కరిముల్లా బేగ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సమాజాభివృద్ధి కోసం చేస్తున్న సేవలను ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

## నేడే రైతులకు సబ్సిడీ పై వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు

**గిద్దలూరు పెన్ పవర్ మే 4**

నేటి ఉదయం (సోమవారం) గం. 11:00 లకు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ, గిద్దలూరు ప్రాంగణం లో గిద్దలూరు నియోజకవర్గ రైతులకు సబ్సిడీ పై వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు , పచ్చి రొట్టె విత్తనాలు శాసనసభ్యులు, గిద్దలూరు శ్రీ.ముత్తుముల అశోక్ రెడ్డి చే పంపిణీ కార్యక్రమం జరుగుతుందని. వ్యవసాయ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# జనన ధ్రువీకరణ పత్రాలు పంపిణీ

## పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు





**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 4**

చంద్రశేఖరపురం మండల పరిధిలోని నల్లమడుగుల గ్రామమునకు చెందిన పలువురు ఎస్టీ కాలనీ వాసులకు జనన ధ్రువీకరణ పత్రాలను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎస్టీ కాలనీవాసులు జీవనోపాధి కొరకు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లి కొన్ని నెలలపాటు పనులు పూర్తి చేసుకొని సొంత ప్రాంతాలకు వస్తూ ఉంటారని తెలిపారు. వారిలో కొంతమందికి జనన ధ్రువీకరణ పత్రం లేనందువల్ల ఆధార్ కార్డు, రేషన్ కార్డు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోవడంతో స్థానిక టిడిపి నాయకులు కాలనీవాసుల సమస్యను గుర్తించి మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు మరియు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి తెలియపరచగా



ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పందించి అధికారులతో మాట్లాడి జనన ధ్రువీకరణ పత్రాలు కాలనీవాసులకు అందేటట్లు కృషి చేశారని తెలిపారు ఈ సందర్భంగా ఎస్టీ కాలనీవాసులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి మరియు టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జి నాగిశెట్టి చిన్న మాలకొండయ్య, మండల టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్, అట్లూరి రామకృష్ణంరాజు, పునుగుపాటి రవికుమార్, శ్రీరామ్ శ్రీనివాసులు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుర్రం వెంకటేశ్వర్లు, యూనిట్ ఇన్చార్జీలు బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకట కొండయ్య, టిడిపి నాయకులు షేక్ అక్బర్, గుర్రం నాగేశ్వరరావు, సూరిపోగు కొండయ్య, కోడిగుంపల తిరుపాలు, షేక్ ఖాజావలి, షేక్ రహిమాన్, కోటగిరి ప్రసాదు, మోహన్ రావు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాలి

### స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా



**గిద్దలూరు పెన్ పవర్ మే 4**

భారత దేశంలో 42 సం,, రాలుగా విద్యార్థి, యువకులను చైతన్య పరచి దైవాదేశాలకు అనుగుణంగా సమాజ పునర్నిర్మాణానికి సంసిద్ధుల్ని చేస్తుందని. విద్యాలయాల్లో నైతిక విలువల్ని పెంపోదిస్తు, ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ కృషి చేస్తుందని. ప్రతివారం చిన్న పిల్లలకి, విద్యార్థులకు, యువకులకు నైతిక శిక్షణ కొరకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా వేసవి సెలవులను పురస్కరించుకొని గిద్దలూరు లోని చిన్న మసీద్ లో ప్రతి ఏడు లానే ఈసారి కూడా హై స్కూల్ స్థాయి పిల్లలకి నైతికశిక్షణ తరగతులను ఎస్ ఐ ఓ నిర్వహించింది. ఏప్రిల్ 27 నుండి ఈనెల 4 వ తేదీ వరకు విద్యార్థులకు నైతిక ఆధ్యాత్మిక సందేశాత్మక శిక్షణా తరగతులను ఎస్ఐఓ నిర్వహించింది. ఇందులో 50 మంది విద్యార్థులు పాల్గొని ప్రయోజనం పొందారు. ఆదివారం నాడు శిక్షణ తరగతుల ముగింపు సమావేశం జరిగినది. ఇందులో తరగతులకు హాజరైన విద్యార్థుల్లో విశేష ప్రతిభచూపిన వారికి బహుమతులు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఎం. పి . జే. సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ ఎస్. ఎం. ఖదీర్, స్థానిక జె ఐ ఎహెచ్ సభ్యుడు ఫాజిల్, ఎస్ ఐ ఒ స్థానిక అధ్యక్షులు ఫయాజ్ హుస్సేన్, సభ్యులు ఇంకా మస్జిద్ ఇమాములు పాల్గొన్నారు.

# పెద్దరాజుపాలెంలో పోలేరమ్మ, అంకాలమ్మ, చౌడేశ్వరి దేవి అమ్మవార్ల తిరునాళ్ల



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 4**

చంద్రశేఖరపురం మండల పరిధిలోని పెద్దరాజుపాలెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోలేరమ్మ, అంకాలమ్మ, చౌడేశ్వరి దేవి అమ్మవార్ల తిరునాళ్లను నిర్వహించుచున్నామని ఆలయ నిర్వహకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు నుండి ప్రారంభించామని ఆరవ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. అమ్మ వార్లకు అభిషేకములు, పూజా కార్యక్రమంలు, గట్టపు కడవ, అమ్మవారి గ్రామోత్సవము, అమ్మవారికి ముగ్గు, పాప, కొర్ల బండి ఉత్సవము, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం, 6వతేదీ అభిషేకములు, విశేష పూజా కార్యక్రమంలు, బండ్లు పొంగళ్ళు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పూజా కార్యక్రమంలు జరుగు అన్ని రోజుల పాటు ప్రజలకు భక్తులకు దాతల సహకారంతో ఉదయం అల్పాహారం మధ్యాహ్నం రాత్రికి భోజన సదుపాయం కల్పించామని తెలిపారు కావున అధిక సంఖ్యలో భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మ వార్ల తీర్థప్రసాదాలు స్వీకరించి అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# బత్తుల వారి గృహప్రవేశంలో పాల్గొన్న వైసీపీ నాయకులు





**పామూరు, పెన్ పవర్,మే4**

పామూరు మండలం దూబగుంట పంచాయతీ పడమటపల్లి గ్రామంలో బత్తుల లక్ష్మీ నరసయ్య - రమణమ్మ ల నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పామూరు మండలం ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శి గట్లా విజయ భాస్కర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కందుల శ్రీనివాసులరెడ్డి, కందుల శివరామిరెడ్డి,బత్తుల మస్తాన్ రెడ్డి,చెరుకుల చిన్నపరెడ్డి, బోయల్ల భాస్కరరెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపి కొత్త ఇంట్లో మీకు ఎల్లప్పుడూ సంతోషం మరియు శ్రేయస్సు ఉండాలని ఆశీర్వదించారు.

# పదోతరగతి 1984-85, బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### నాటి తీపి గుర్తులను జ్ఞాపకం చేసుకుంటూ ఉపాధ్యాయులను గౌరవిస్తూ , ఆనంద డోలికల్లో పూర్వవిద్యార్థులు



**గిద్దలూరు పెన్ పవర్ మే 4**

రాచర్ల మండలం అనుమలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1984-85, సంవత్సరం లో పదోతరగతో చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరికి ఒకరు ఆత్మీయంగా కలుసుకొని, క్లాస్ రూమ్ చదువుకున్న రోజులు,గురువులు చెప్పిన పాఠాలు,వారి తీపి గుర్తులు గుర్తు చేసుకున్నారు. అప్పటి పాఠాలు భోధించినా టీచర్స్ విద్యార్థులను ఒక టీచర్స్ గా, డాక్టర్లుగా, దేశ రక్షణ ఆర్మీ లో చేరిన వారు,బిజినెస్ రంగంలో స్థిరపడిన వారు ఇలా అనేక రకాలుగా వివిధ స్థాయిలో స్థిరపడిన వారు గురువులు తమను తీర్చి దిద్దరని పాత జ్ఞాపకాలను పంచుకున్నారు ఈ సందర్భంగా గురువులను ఘనంగా సన్మానం చేశారు. ఆనందాల కు అవధులు లేవు .అనంతరం గురువులకు పూర్వ విద్యార్థులు బట్టలు పెట్టి వారి ఆశీస్సులు పొందారు.

# బోగోలు ఉన్నత పాఠశాలకు లక్ష రూపాయలలు నిధి

**అర్ధవీడు, పెన్ పవర్ , మే 4**

1998-2003 విద్యా సంవత్సరాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బోగోలు నందు విద్యన భ్యసించి న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది ఈ కార్యక్రమం లో ఆనాటి ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు పాల్గొని పాఠశాలతో , సహచరులతో తమ కున్న జ్ఞాపకాల ను స్మరణకు తెచ్చుకున్నారు అదే విధముగా అప్పటి ఉపాధ్యాయులందరిని సత్కరించారు .ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థి చక్రధర్ రెడ్డి విద్యా ర్థులను ప్రోత్సాహించాలనే తలంపుతో 100000 రూపాయలతో పాఠశాల కు నిధిని ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులందరి తరపున హృదయపూర్వక కృతజ్ఞతాభినందనలు తెలీయజేశారు.



# ప్రాంగణ ఎంపికలలో 97 మంది శ్రీ హర్షిణి విద్యార్థులు ఎంపిక



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 04**

శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఆదివారం నాడు టాటా కంపెనీ, ఏసీఈ అకాడమీ వారి ప్రాంగణ ఎంపికలు జరిగాయి.ఈ ఎంపికలలో టాటా ఐటీ కంపెనీ లో 3 లక్షల ప్యాకేజీ తో మొత్తం 30 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.టాటా నాన్ ఐటీ కంపెనీలో 2.3 లక్షల ప్యాకేజీ తో 48 మంది ఎంపికయ్యారు. ఏసీఈ అకాడమి లో 2.4 లక్షల ప్యాకేజీ తో 19 మంది ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణి అని తెలియజేశారు. దీనికి కారణం కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుండి కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీ చేరిన విద్యార్థికి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకొని మరియు క్యాంపస్ ప్లేస్మెంట్స్ కు కావలసిన అర్థమెటిక్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ మొదటి సంవత్సరం నుండి డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుందని తెలియజేశారు.ఎంపిక కాబడిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కోఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధిరీష్ , ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# రక్తదానం చేసిన ఉమ్మడిశెట్టి శ్రీను

**పామూరు, పెన్ పవర్, మే4**

తల సేమియా వ్యాధితో బాధపడుతూ మహిళకు ప్రతి నెలకి ఒకసారి రక్తం ఎక్కించవలసిందిగా ఉన్నది. బి పాజిటివ్ రక్తం అవసరమైదని జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కార్యదర్శి రామిశెట్టి సునీల్ కుమార్ దృష్టికి రాగా అతని మిత్రుడైన భారతీయ జనతా పార్టీ పామూరు మండల అధ్యక్షుడు ఉమ్మడిశెట్టి శీను దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన శ్రీను రక్తదానం చేసి నలుగురికి ఆదర్శంగా నిలిచారు. శ్రీను ను పలువురు అభినందించారు. వారితోపాటు కోటపాటి మోహన్ రావు, జనసేన పార్టీ పామూరు మండల జనసైనికులు సోమిశెట్టి వీరాంజనేయులు ఉన్నారు.



## మండ్ల వారి వివాహా కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల

**అర్ధవీడు, పెన్ పవర్ , మే 4**

అర్ధవీడు మండలం, పాపినేనిపల్లె గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు టీడీపీ నాయకులు మండ్ల రంగయ్య గారి కుమారుడు చి. రవికుమార్ మరియు కాశీలక్ష్మి లకు జరిగిన వివాహా కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

## పెద్ద కర్మకు హాజరైన జనసేన నాయకులు..



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 4:**

గొట్టిపాటి లక్ష్మీనారాయణకు ఘన నివాళులర్పించిన ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షులు గాదెవెంకటేశ్వరరావు బాపట్ల నియోజకవర్గం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు గొట్టిపాటి శ్రీకృష్ణ తండ్రి గొట్టిపాటి లక్ష్మీ నారాయణ పెద్ద కర్మకు హాజరై లక్ష్మి నారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన పార్టీ నాయకులు విన్నకోట సురేష్ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పసుపులేటి మహేష్, చిలకల సురేంద్ర, గరిగంటి శ్రీనివాసరావు,దేగల అజయ్, అంకిరెడ్డి అనూష్, పెదమల్లు గంగరాజు, సాయి రాంబాబు, దాసరి వినోద్, కంచర్లపల్లి నరేంద్ర, పడమటి ధర్మారావు గౌడ్, సంగీత ఏసోబు, దండుప్రోలు కిషోర్, తదితరులు నివాళులర్పించారు.

## చైర్మన్ పై అవిశ్వాసం ఉంటుంది



**చీరాల,పెన్ పవర్,మే 04**

చీరాల మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పై ఈనెల 14వ తేదీన అవిశ్వాస తీర్మానం ప్రక్రియ యధావిధిగా సాగుతుందని టిడిపి ఎమ్మెల్యే కొండయ్య స్పష్టం చేశారు.టిడిపి కౌన్సిలర్లతో కలిసి ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ చైర్మన్ శ్రీనివాసరావు ఇటీవల వైసిపి నుండి తమ పార్టీలోకి వచ్చినప్పటికీ అవిశ్వాసం ఆగేది లేదన్నారు.ఇదే విషయాన్ని శ్రీనివాసరావుకి స్పష్టం చేశానన్నారు.పార్టీ కౌన్సిలర్లకు పూర్తిగా అండగా ఉంటానన్నారు.అవిశ్వాసం పై జరిగే ఓటింగ్ లో ఎక్స్ అఫిషియో సభ్యుల హోదాలో తాను,బాపట్ల ఎంపీ కృష్ణ ప్రసాద్ కూడా పాల్గొంటామని చెప్పారు.

## తిమ్మాపురం శివారులో రోడ్డు ప్రమాదం...

### డ్రైవర్ నిద్రమత్తు వలన ఘటన.....తప్పిన పెనుప్రమాదం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 04**

యడ్లపాడు : మండలంలో తిమ్మాపురం శివారులో ఆదివారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చెన్నై నుంచి గుంటూరు దిశగా వేగంగా ప్రయాణిస్తున్న కంటైనర్ లారీ, డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా అదుపుతప్పి నేరుగా హైవే సెంట్రల్ డివైడర్‌పై ఎక్కింది. అక్కడ ఏర్పాటు చేసిన భారీ ఇనుప స్తంభాన్ని ఢీకోవడంతో వాహనం ముందు భాగంతో పాటు స్తంభానికి బిగించిన సీసీ కెమెరాలు ధ్వంసం అయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, ఇనుప స్తంభాలను తొలగించి రహదారి మీద ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్న సమయం కావడం, వాహనాల రద్దీ లేకపోవడం, ఎవరికీ గాయాలు కాలేదు. పెను ప్రమాదం తప్పిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి డ్రైవర్ అలసట, నిద్ర మత్తే ప్రధాన కారణమని పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ప్రమాదం జరిగిన చోట సీసీ కెమెరాలు ధ్వంసమైన నేపథ్యంలో, యుద్ధప్రాతిపదికన వాటిని తొలగించి ట్రాఫిక్‌ను సరళీకృతం చేసినట్లు ఎస్ఐ టి శివరామకృష్ణ తెలిపారు.



# ఉచిత వైద్య సేవకు సౌకర్యాల వితరణ








**వేటపాలెం, పెన్ పవర్, మే 04**

వేటపాలెం మండలంలోని పందిల్లపల్లిలో గత 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం నకు వచ్చు పేషెంట్ల యొక్క సౌకర్యాల నిమిత్తం ఎన్ఆర్ఐ పల్లపోలు రమేష్ సుమారు 40 వేల రూపాయలు వెచ్చించి ఆర్ సి సి రేకుల షెడ్డు, ఔషధాల భద్రతకు ఇనుప బీరువా, పేషెంట్లు కూర్చునేందుకు బల్లలు ,వగైరాలను తన తల్లిదండ్రులు పల్లపోలు శివరాం వెంకట సుబ్బరావమ్మ ల ఆధ్వర్యంలో నిర్మించినట్లు ఉచిత వైద్య శిబిర నిర్వాహకులు సుబ్బారావు ఎలియాస్ షారుక్ తెలిపారు. గ్రామ పెద్దలు ఊటుకూరు శ్రీమన్నారాయణ, డాక్టర్ బొగ్గుల బ్రహ్మం తదితరులు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ డాక్టర్ బి బ్రహ్మం మాట్లాడుతూ సేవా దృక్పథంతో మూడు దశాబ్దాలుగా సుబ్బారావు చేస్తున్న ఉచిత వైద్య సేవలు అభినందనీయమని తెలిపారు. దాతలు అందించిన సహకారంతో పేదలకు వైద్య సేవలు అందించడం ఆదర్శనీయమన్నారు. గ్రామ పెద్దలు ఊటుకూరు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ఎంతోమంది మధుమేహ వ్యాధిగ్రస్తులు, ప్రమాదాల వలన గాయాల పాలైన వారికి ఉచిత సేవలందిస్తున్న సుబ్బారావు వలన పందిళ్ళపల్లి గ్రామానికి మంచి పేరు లభిస్తుందని కొనియాడారు. పలువురు పేషెంట్లు తమకు అందుతున్న ఉచిత వైద్యం గురించి వివరించారు. ఈ సందర్భంగా సుబ్బారావును అభిమానులుదుశ్యాలువ తో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పేషెంట్లు పాల్గొన్నారు.

# ఉద్యమానికి మేము సైతం

### తీగలేరు కోసం గ్రామాల్లో కదలిక -పాతచెరువు తండాలో పోస్ట్ కార్డు ఉద్యమం





**పుల్లలచెరువు పెన్ పవర్ మే 4**

వెలిగొండ ప్రాజెక్ట్ తీగలేరు కాలువ పనుల సాధనకోసం రైతులు మొదలుపెట్టిన పోస్ట్ కార్డు ఉద్యమం ఊపందుకుంటుంది. ఆదివారం మండలంలోని పాత చెరువు తండాలో జరిగిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. శాశ్వత కరువు నివారణ కోసం ఇటువంటి మంచి కార్యక్రమానికి రైతుల మద్దతు తప్పకుండా ఉంటుందని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు కె. జానకి రఘు, లింగంగుంట్ల రాములు, జి. గురునాధం, బంకా శ్రీనివాసరావు, కోటిరెడ్డి, నాగిరెడ్డి తీగలేరు కాలువ ప్రాధాన్యతను రైతులకు వివరించారు. వెలిగొండ ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేసి తీగలు పనులను ప్రారంభించి పుల్లల చెరువు మండల రైతులకు మేలు చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని కోరుతూ రైతులు పోస్ట్ కార్డులను రాసి సంతకాలు చేశారు. రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని అందుకు రైతులంతా స్వచ్ఛందంగా సహకరిస్తామని ముక్తకంఠలతో చెప్పారు. రైతులకు మేలు జరిగే ఇటువంటి కార్యక్రమాలకు పార్టీలకతీతంగా రాజకీయాలకతీతంగా అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగేశ్వరరావు నాయక్, శ్రీను నాయక్, వెంకటేశ్వర్లు నాయక్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### కసినేపల్లిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో

# 200 మంది రోగులకు వైద్య పరీక్షలు

**కాకినాడ ఎస్ బి సి సహకారంతో ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు.**

**మండలంలోని పలు గ్రామాల నుంచి తరలివచ్చిన రోగులు.**

**రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసిన వైద్యులు.**

**వైద్య శిబిరం నిర్వహించేందుకు సహకరించిన కాకినాడ ఎస్ బి సి కి ధన్యవాదాలు తెలిపిన ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య.**







**కొమరోలు పెన్ పవర్ మే 4.**

కొమరోలు మండలం కసినేపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి తరలివచ్చిన 200 మంది రోగులకు వైద్యులు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు .కాకినాడ ఎస్ బి సి సహకారంతో కొమరోలు మండల ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు . ఉచిత వైద్య శిబిరాన్ని ఎస్బిసి డైరెక్టర్ ప్రవీణ్ చక్రవర్తి ,ప్రాజెక్టు కోఆర్డినేటర్ వంశీ ప్రారంభించారు. వైద్య శిబిరానికి మండలంలోని నలుమూలల నుంచి 200 మందికి పైగా రోగులు తరలివచ్చారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ కమలేశ్వర్ ,డాక్టర్ రవి ,డాక్టర్ సులోమి ,డాక్టర్ జోత్స్న రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో రోగులకు బీపీ ,షుగర్ ,గుండె జబ్బులు ,దంత వైద్యం, కీళ్లనొప్పులు, తదితర అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో రోగులు హర్షం వ్యక్తం చేసి వైద్య శిబిరం నిర్వహకులకు ధన్యవాదాలు తెలిపారు .ఆ సందర్భంగా ఎస్బిసి డైరెక్టర్ ప్రవీణ్ చక్రవర్తి మాట్లాడుతూ తాము నిర్వహించిన వైద్య శిబిరానికి తరలివచ్చి వైద్య సేవలు పొందిన రోగులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు .ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షులు విజయం చిన్న నరసయ్య మాట్లాడుతూ తమ ఆహ్వానం మేరకు కసినేపల్లి గ్రామంలో ఉచితంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయుటకు సహకరించిన ఎస్ బి సి కాకినాడ వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం విజయవంతం చేసిన ఎస్బిసి డైరెక్టర్ కోఆర్డినేటర్లకు, వైద్యులకు, ఏఎన్ఎంలు, ఎస్ బి సి సిబ్బంది ,104 వాహన సిబ్బంది, ఏఎన్ఎం సౌజన్య ,తిరుపతమ్మ, అంగన్వాడీ టీచర్ దీవెనమ్మ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

## కృత్రిమ అవయావాలు పంపిణీ









**చీరాల, పెన్ పవర్, మే 04**

ఎన్నారై వాసవి అసోసియేషన్, సికింద్రాబాద్ కుసుమ శ్రీనివాస్, కృష్ణకుమారి ఆర్థిక సహాయంతో ఆవోపా మహిళా విభాగం చీరాల, ఖమ్మం రోటరీ ట్రస్ట్ సంయుక్తంగా చీరాలలో కృత్రిమ పాదాలు, క్యాలిఫర్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య పాల్గొని దివ్యాంగులకు కృత్రిమ పాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవోపా ఛైర్మన్ మురళీకృష్ణ, ఆవోపా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్ మెన్ పై చర్యలు తీసుకుంటాం- ఎమ్మెల్యే

**చీరాల,పెన్ పవర్,మే 04**

పేరాల జక్కావారి వీధిలో శనివారం విద్యుత్ షాకుకు గురై మృతిచెందిన సునీల్ పార్థివదేహాన్ని చీరాల ఏరియా హాస్పిటల్ లో ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య పరిశీలించి విషయంపై సంబంధిత అధికారులను ఆరా తీశారు. నిర్లక్ష్యం వహించిన సంబంధిత లైన్మెన్పై తగు చర్యలు తీసుకుంటానని, బాధిత కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.





## త్యాగరాజు స్థానం శాశ్వతం - ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 04**

ప్రపంచ సంగీత చరిత్రలో త్యాగరాజ స్వామి కర్ణాట సంగీతానికి సమున్నతమైన స్థానం ఉందని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. త్యాగరాజ స్వామి జయంతి సందర్భంగా మంగమూరు రోడ్ లోని గాయత్రి అమ్మవారి మందిరంలో శ్రీ త్యాగరాజ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పొన్నూరు వేంకట శ్రీనివాసులు "త్యాగరాజ స్వామి జీవితం – కృతుల పరమార్థం" అనే అంశంపై ప్రసంగించారు. సంగీత జ్ఞానానికి భక్తికి మించిన సాధన లేదని నమ్మి నాదోపాసన ద్వారా రాముడిలో ఐక్యమైపోయిన తెలుగు వాగ్గేయకారుడు త్యాగరాజ స్వామి అని అన్నారు. త్యాగరాజ స్వామి పూర్వీకులు ప్రకాశం జిల్లా కాకర్లకు చెందిన వారు కావటం జిల్లా చేసుకున్న అదృష్టంగా అభివర్ణించారు. 24 వేల కృతులను రచించి సంగీతానికే దిశా నిర్దేశం చేశారని అన్నారు. వారి జీవితంలోని మధురమైన ఘట్టాలను, కృతులలోని పరమార్థాలను తన ప్రసంగం ద్వారా రస రమ్యంగా పలికించి ప్రేక్షకుల కరతాల ధ్వనులు అందుకున్నారు. సంస్థ అధ్యక్షులు పిన్నంరాజు నరసింహారావు, సభ్యులు ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు. అనంతరం వసుంధర, నాగలక్ష్మి, మానసి, ప్రవల్లిక, దేవసేన వీణానాదం అలరించింది. త్యాగరాజస్వామి ఆరాధన జయంతి మహోత్సవాలను ఘనంగా నిర్వహించిన నిర్వాహకులను పలు అభినందించారు.



పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

# విద్యార్థులు తల్లిదండ్రులను గురువులను గౌరవించడం నేర్చుకోవడం మంచిది

### ఆర్యవైశ్య విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సహకాలు అందించిన కావలి ఆర్యవైశ్య సంఘం.









**కావలిపెన్ పవర్. మే 4**

కావలి పట్టణంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులైన తటవ ర్తి రమేష్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కార్యాలయంలో ఆర్యవైశ్య విద్యార్థులైన పదో తరగతిలో మెరిట్ సాధించి ప్రతిభను కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్లో మంచి మార్కులు సాధించి ఘనత తెచ్చిపెట్టిన ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు కావలి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఆర్యవైశ్య భవన్లో పాల్గొన్నారు. ఒక వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ నుంచి ఒక క్రమశిక్షణ కలిగి సైనికుడిలా చదువుతూ ఉంటే ఆ చదివే వారిని ఒక ఉన్నత స్థాయికి తీసుకు వెళుతుందని ఆ చదివే ఆ విద్యార్థి యొక్క సంపద,ఆస్తి, ఐశ్వర్యము అవుతుందని ఆ చదువుని ఎవరు కూడా ఈ ప్రపంచంలో దొంగలింపలేరని వారు తెలిపారు. చిన్న వయసు నుండి తల్లిదండ్రులకు విధేయత చూపిచ్చు గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా మంచి లక్షణాలు కలిగి మంచి ప్రవర్తన కలిగి జీవించాలని విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి తెలిపారు. అలాగే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు హితబోధ చేశారు. పిల్లలను ఎక్కువ సమయం చదువుని కేటాయించే విధంగా వారిపై ఉపాధ్యాయులే కాకుండా



తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలని వారు తెలిపారు. చదువుల తల్లి విద్యార్థినీ విద్యార్థులకు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని వాళ్ళని ఆశీర్వదించారు. అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం తరపున ఇలాంటి చేయూతని ఇవ్వడం గొప్ప కార్యము అని వారు ఆర్యవైశ్య సంఘం నాయకులను ప్రశంసించారు. విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉన్నత స్థితిలో ఉండాలని అలాగే గురువులకు చదువుకున్న పాఠశాలలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తటవర్తి రమేష్ మాట్లాడుతూ, కావలి పట్టణ ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం ఎప్పుడు పేదవారికి తోడుగా ఉంటుందని ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలని,మా కమిటీ సభ్యులు అందరూ కలిసి ఒక నిర్ణయం తీసుకొని ఇటువంటి ప్రోత్సాహకాలు ఆర్యవైశ్యులకి ఇవ్వడం ద్వారా వారు ఇంకా ఉన్నత చదువులు చదివేందుకు చేయూతనవుతుందని తెలిపారు. ప్రతి ఆర్యవైశ్యవిద్యార్థిని, విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయాలని కష్టపడి ఇష్టముతో చదువుకోవాలని రాబోయే రోజుల్లో మంచి ఉన్నత ఉద్యోగాల్లో మిమ్మల్ని చూడాలని ఆ ఆశ నాకు ఉందని వారు తెలిపారు. అనంతరం మా ఆర్యవైశ్య సంఘం తరపున పేద ఆర్యవైశ్యులకు చదువు కొరకు సహాయం చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని విద్యార్థినీ, విద్యార్థులు కూడా భవిష్యత్తులో మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆ దేవుడు మీకు ఎప్పుడు తోడుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కమిటీ సభ్యులు వి.వి. సునీల్ కుమార్ గుప్తా, ఓరుగంటి రామకృష్ణ, గాదం శెట్టి మధుసూదన్, కావలి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేసవి తాపాన్ని తీరుస్తాయి

వేసవిలో తాటి ముంజులు తినడం వల్ల వేసవి తాపం తీరుతుంది శరీరం డిహైడ్రేషన్ గురి కాకుండా చేసి వడదెబ్బన భారీ పడకుండా రక్షణ కల్పిస్తాయి అందుకే తాటి ముంజులకు అంత ప్రస్థానం తోట ఏడుకొండలు జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ సీతారామపురం.





# క్రీడల అభివృద్ధికి కూటమి పెద్దపీట

### శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

**వెంకటాచలం (పెన్ పవర్) మే 0**

వెంకటాచలం మండలంలోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో నిర్వహించిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ మెన్ అండ్ ఉమెన్ టోర్నమెంటు ప్రారంభోత్సవానికి ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ రవినాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు , యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.కె.సునీతతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని టోర్నమెంటును ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులనుద్దేశించి శాప్ ఛైర్మన్ ప్రసంగించారు. దేశంలోనే అత్యుత్తమంగా ఏపీ స్పోర్ట్స్ పాలసీని రూపొందించాం. ప్రణాళికాబద్ధంగా స్పోర్ట్స్ పాలసీని అమలు చేస్తున్నాం. అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులు రాణించేలా క్రీడాప్రోత్సాహకాలు భారీగా పెంచడం జరిగింది. జ క్రీడల పట్ల సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు. జ దేశంలోనే క్రీడారంగాన్ని ప్రోత్సహిస్తున్న ఏకైన విద్యాశాఖమంత్రి శ్రీ నారా లోకేష్ స్కూల్ స్థాయి నుంచే క్రీడల్లో రాణించేలా నారా లోకేష్ అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు.క్రీడాకారుల ప్రయోజనాలపై సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. స్పోర్ట్స్ పాలసీలో పొందుపరిచిన స్పోర్ట్స్ రిజర్వేషన్ 3శాతం అమలుకు జీఓ జారీ చేసి మరోసారి క్రీడల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. జ స్పోర్ట్స్ కోటా 3శాతం అమలుతో ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పోలీస్, ఎక్సైజ్, అటవీశాఖలతో సహా యూనిఫామ్ సర్వీసులన్నిటిలోనూ రాత పరీక్షలు అవసరం లేకుండానే క్రీడాకారులకు నేరుగా నియామక అవకాశాలు లభిస్తాయి. గతంలో 29 క్రీడలకు మాత్రమే స్పోర్ట్స్ రిజర్వేషన్ వర్తించేది. 3శాతం అమలుతో ఏపీలో 68 క్రీడలకు రిజర్వేషన్ వర్తిస్తుంది. ముఖ్యంగా గతంలో నోటిఫికేషన్ విడుదల చేసిన 10 సంవత్సరాల్లోపు మాత్రమే క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్ కాలపరిమితి ఉండేది. ప్రస్తుతం విడుదలైన





మార్గదర్శకాలతో స్పోర్ట్స్ రిజర్వేషన్‌కు కాలపరిమితి లేదు. 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్‌ను అమలు చేయడం వల్ల క్రీడాకారులకు ప్రభుత్వ కొలువుల్లో మెరుగైన అవకాశాలు లభించే అవకాశాలు పెరిగాయి. ఏపీలో ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించి ఇకపై ఏ నోటిఫికేషన్ విడుదలైనా రాత పరీక్ష




లేకుండా క్రీడాకారులు సాధించిన మెడల్స్, వారి ప్రతిభ ఆధారంగానే ఉద్యోగ అవకాశాలను కూటమి ప్రభుత్వం కల్పిస్తుంది. క్రీడాకారులకు గతంలో ఇచ్చిన హామీ మేరకు వారికి జీవితభద్రతను కల్పిస్తున్నాం. ఇప్పటివరకూ ఏ ప్రభుత్వం కూడా చేయలేని సాహసాన్ని కూటమి ప్రభుత్వం చేసి చూపించింది. 35 ఏళ్ల క్రితం స్వర్గీయ ఎన్టీఆర్ దృష్టికి క్రీడాకారులు తీసుకొచ్చిన విజ్ఞప్తిని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌ల పరిశీలనలో పెట్టగా వారి సహకారంతో క్రీడాకారుల కలను సాకారం చేశాం. క్రీడాకారులు 35 ఏళ్లుగా కోరుతున్న కోరికను సీఎం నెరవేర్చుతూ స్పోర్ట్స్ కోటా కింద 3శాతం హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయం. దీని కారణంగా ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీలో రాష్ట్రవ్యాప్తంగా 421 మంది క్రీడాకారులకు ఉద్యోగ భద్రత లభిస్తుంది. కాబట్టి క్రీడాకారులు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అత్యుత్తమంగా రాణించాలి. రాష్ట్ర, దేశ గౌరవాన్ని పెంపొందించాలి.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి





**కందుకూరు పెన్ పవర్, మే 4**

ఆదివారం ఉదయం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్లో జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మరణించారు. వివరాల్లోకెళ్తే పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో లారీ ఓసైకిల్ ను ఢీ కొట్టి ముందు టైరు సైకిల్ పై ఎక్కి కొంచెం దూరం ఈడ్చుకు రావడంతో నేరెళ్ళ రంగయ్య (74) కుడికాలు నుజ్జునుజ్జయింది. తీవ్రంగా గాయపడిన రంగయ్యను 108 అంబులెన్స్ లో ఒంగోలు రిమ్స్ హాస్పటల్ కు తరలించగా రంగయ్య మరణించినట్లు బంధువులు తెలిపారు.

# శ్రీ సీతారాముల కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

### కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి







**ఉలవపాడు పెన్ పవర్, మే 4**

మండలంలోని కరేడు పంచాయతీ టెంకాయచెట్లపాలెం గ్రామంలో గ్రామస్తుల ఆహ్వానం మేరకు శనివారం రాత్రి శ్రీ సీతారాములు వారి కళ్యాణం మరియు లక్ష్మమ్మ జాతరలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శ్రీ సీతారాముల స్వామి వారి కళ్యాణ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడ జరుగుతున్న కబడ్డీ పోటీలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాపు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

# నూతన కార్యవర్గం ఎన్నిక







**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 04**

కాపు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక కాపు కల్యాణ మండపంలో కాపు ఎంప్లాయిస్ కన్వీనర్ ఆరిగ వీరప్రతాప్ ఆధ్వర్యంలో జరిగింది. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కొల్లా సుఖదేవ్, సుంకర తిరుమల నాయుడు, ట్రెజరర్‌గా పెద్దిశెట్టి సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా సిరిగిరి రామచంద్ర, వాసాల ప్రసన్నకుమార్, సిరిగిరి శ్రీనివాసరావు, జి ఆంజనేయులు, సాదు నరసింహారావు, జాయింట్ సెక్రెటరీలుగా బ్రహ్మయ్య నాయుడు, సోమశేఖర్ , నిశంకం బ్రహ్మయ్య, రమేష్ లు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి శ్రీనివాసరావు,మహిళా ప్రతినిధిగా పసుపులేటి అనురాధ ఎన్నిక చేశారు. అడ్వైజరీ కమిటీలో చిట్టెం వెంకటేశ్వర్లు, పసుపులేటి మారుతి ప్రసాద్, దండే వెంకటేశ్వరరావు, కొల్లా హనుమంతరావులను ఎంపిక చేసినట్లు నిర్వహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు కాపు ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ కాపు ఉద్యోగుల తోపాటు విద్యార్థులకు, విశ్రాంత ఉద్యోగులకు తోడ్పాటుగా ఉండేందుకే 2014లో కాపు ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. సుదీర్ఘకాలం పనిచేసిన తర్వాత కొన్ని అనివార్య కారణాలతో సంఘం కార్యకలాపాలు కొంత వెనకబడ్డాయని తిరిగి పునరావృతం చేసేందుకు సంఘ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు నూతన కమిటీని ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. ఈ సంఘం ఏ సంఘాలకు కాని, కులాలకు వ్యతిరేకం కాదని, ఏ రాజకీయ పార్టీలకు సంబంధం లేదని కేవలం కాపు ఉద్యోగులు, విద్యార్థులు, కాపు సంఘస్తులకు తోడ్పాటుగా ఉండేందుకే సంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏపీ కమర్షియల్ టాక్స్ స్టేట్ జనరల్ సెక్రటరీ కొప్పోలు సుధాకర్ ప్రకటించారు. నూతన కార్యవర్గానికి ఏపీ విద్యుత్ సర్వీసెస్ జనరల్ సెక్రటరీ తంగా సాంబశివరావు ఏపీ స్టేట్ మెడికల్ ఎంప్లాయిస్ జాయింట్ సెక్రెటరీ వరదా కృష్ణా రావు, సంఘం వ్యవస్థాపకులు జేష్ఠ వరప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నారిశెట్టి రామ మోహనరావుల మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు రాక్స్ ప్రకాశం అడ్మిన్ కే. రామ మోహన రావు, వివిధ కాపు ఉద్యోగ ఉపాధ్య సంఘాలు, కాపు రిటైర్డ్ ఎంప్లాయిస్, కాపు నాయకులు జిల్లా నలుమూలల నుండి విచ్చేసి కమిటీకి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియచేసి, నూతన కమిటీకి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా కొప్పోలు సుధాకర్ మాట్లాడుతూ కాపు ఉద్యోగుల సమస్యలను సామరస్యంగా పరిష్కార దిశగా కాపు ఉద్యోగుల వెల్ఫేర్ సంఘం పనిచేయాలని తెలిపారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాపు కులస్థుల సంక్షేమం కోసం నూతన కార్యవర్గం పనిచేస్తుందన్నారు. కాపు ఉద్యోగుల సంఘంలో మొదటి నుంచి కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతూ నేడు నూతన అధ్యక్ష కార్యదర్శులుగా బాద్యతలు చేపట్టామన్నారు. జిల్లాలో కాపు ఉద్యోగులకు ఎటువంటి సమస్య తెలెత్తిన వారికి సంఘం అండగా ఉంటుందనే భరోసా కల్పించేలా నూతన కార్యవర్గం పనిచేస్తుందన్నారు. ఎవరికైనా ఏదైనా పనిఉన్నప్పుడు ఏప్రభుత్వ కార్యాలయంలో కలిస్తే ఆసమస్యకు పరిష్కారం దొరుకుతుందో తెలియజేసి ఆ సమస్య పరిష్కారం చేసేలా సంఘం అండగా ఉంటుందన్నారు. కాపు సంఘంలోని ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉండేందుకు తొలి అడుగుగా సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాపు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే

### పట్టణ టిడిపి నాయకులను అభినందించిన ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు పెన్ పవర్, మే 4**

వేసవికాలం దృష్ట్యా ప్రజల కొరకు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పామూరు రోడ్ ఎన్టీఆర్ జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఆదివారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా ప్రజల కోసం పట్టణ టిడిపి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. పట్టణ తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు చేయాలని పట్టణ పార్టీ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. చలివేంద్రం ప్రారంభించిన తర్వాత ఏర్పాటు చేసిన మజ్జిగను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ముచ్చు శ్రీను పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, వడ్డెళ్ళ రవిచంద్ర అత్తంటి శ్రీహరి నాయుడు, ముచ్చు వేణు, చుండూరి శ్రీను, మోదడుగు వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకట సుధాకర్, చీదెళ్ల వేణు, ఉన్నం వీరాస్వామి, మేడ మల్లికార్జున, ఉన్నం కొండలరావు, పీలా శ్రీను, ముప్పవరపు వేణు అత్తింటి శివకృష్ణ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### తేనేటి విందులో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల





**అర్ధవీడు, పెన్ పవర్, మే 4**

అర్ధవీడు మండలం, నాగులవరం గ్రామంలో టీడీపీ నాయకులు దండుగ ఇంద్రసేనారెడ్డి గారు నూతన గృహప్రవేశ కార్యక్రమం అనంతరం వారి నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన హెడ్ కానిస్టేబుల్స్



**కందుకూరు పెన్ పవర్, మే 4:**

ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ నందు ఒక పేషెంట్ కి మేజర్ హార్ట్ సర్జరీ నిమిత్తం అరుదు గ్రూపు అయిన –నెగిటివ్ రక్తము అవసరము అని తెలుసుకుని వెంటనే స్పందించిన బ్లడ్ డొనార్స్ వాట్సాప్ గ్రూపు సభ్యులు కందుకూరు సర్కిల్ ఆఫీస్ లో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ నర్రా శంకర్రావు, కందుకూరు పట్టణం సంతోష్ నగర్ గౌస్ మొహియుద్దీన్ తోటకి చెందిన షేక్ ఆజాద్ లు కందుకూరు నుండి ఒంగోలు వెళ్ళి రక్తదానం చేసారు. నర్రా శంకర్రావు, షేక్ ఆజాద్ లు సామాజిక సేవా దృక్పథం కలిగి ఉండి గతంలో కూడా చాలాసార్లు రక్తదానం చేసి చాలామంది ప్రాణాలను కాపాడినారు. సరైన సమయంలో స్పందించి రక్తదానం చేసిన హెడ్ కానిస్టేబుల్ శంకర్రావు షేక్ ఆజాద్ లకు పేషెంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ హెడ్ కానిస్టేబుల్ శంకర్రావు షేక్ ఆజాద్ ల సేవా దృక్పథం అభినందనీయం అని అన్నారు. కందుకూరు పట్టణంలో రోజురోజుకి రక్తదాతలు గణనీయంగా పెరగటం సంతోషకరమన్నారు. ఈ ఎండాకాలంలో ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి రక్త కొరతను తీర్చాలని ఆకాంక్షించారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# ప్రకృతి వ్యవసాయం

## మండల స్థాయి మరియు గ్రామస్థాయి సమావేశా





**సీతారామపురం పెన్ పవర్ -మే 4**

సీతారామపురం మండల పరిధిలోని పబ్బులేటిపల్లి గ్రామం లో ప్రకృతి వ్యవసాయ మోడల్ మేకర్ మల్లెల సురేష్ యూనిట్ ఇంచార్జి మాలిబాబు ఆధ్వర్యంలో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ 2025-26 లో భాగంగా స్కూల్ పిల్లలు మరియు రైతులు మహిళా సభ్యులతో కలిపి గ్రామం లో ర్యాలీ చేసిన అనంతరం గ్రామ సభ లో హాజరు అయిన రైతులు మహిళా సభ్యులు తో అందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలనీ,ఈ వ్యవసాయం లో మొదట పీఎం డి స్ 30రకాల విత్తనాలతో పంట వేసిన అనంతరం ప్రధాన ఖరీఫ్, రబీ పంటలలో కనీసం ఎకరం పొలం లో ఐదు రకాల పంటలు వేసుకోవాలని రైతులు కు తెలియజేసారు.పెరటి తోటలు పెంపకం, ఏ టి ఎమ్, ఏ గ్రేడ్ మోడల్స్ వేసుకొని రైతులు ప్రకృతి వ్యవసాయం లో మంచి దిగుబడులు సాధించి,పెట్టుబడి ఖర్చులు తగ్గించుకొని,ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం కాపాడుకోవాలి అని రైతులు కి మహిళా సభ్యులకు తెలియజేసారు.అందరూ ఆరోగ్యకరమైన పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ద్వారా మన అందరి ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు.అనంతరం ప్రకృతి వ్యవసాయం లో బెస్ట్ ఫార్మర్స్ ముగ్గురు రైతులు కి. లక్ష్మీదేవి, %ఆ%. హస్సణయ్య, %ఔ%. తిరుపతయ్య లకు శాలువ కప్పి సన్మానం చేసి, గ్రామ రైతులు ముగ్గురు కి పి.యం. డి.స్, విత్తనాల సంచులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, లక్ష్మి ప్రశాంతి, పద్మ మరియు గ్రామ పెద్దలు, రైతులు,మహిళలు పాల్గొన్నారు.

# దేశానికి గర్వకారణం

## - ఎన్ సి సి కేడేట్లు.





**వెంకటాచలం, (పెన్ పవర్) మే 04**

10 ఆంధ్ర నేవల్ యూనిట్ యన్ సి సి, నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్ మరియు క్యాంపు కమాండెంట్ గణేష్ గొదంగవే సారథ్యంలో యన్ సి సి మూడవ వార్షిక శిక్షణా శిబిరం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం సరస్వతి నగర్ అక్షర విద్యాలయ నందు గత ఏడు రోజులు నుంచి నిర్వహింపబడుతున్నది. ఈ క్యాంపులో శారీరక వ్యాయామం, యోగాసనాలు షిప్ మోడలింగ్,,ఆయుధ శిక్షణ,పర్సనాలిటీ డెవలప్ మెంట్, ఎన్ సి సి జనరల్, సోషల్ అవేర్నెస్,పేరెడ్ ట్రైనింగ్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, సీమాన్ షిప్,నేవల్ ఓరియంటేషన్,సీమాఫోర్, యాంకర్ వర్క్,కమ్యూనికేషన్, తదితర విషయాలపై శిక్షణ నిచ్చారు.సోషల్ అవేర్నెస్, కమ్యూనిటి డెవలప్మెంట్, జాతీయ సమైక్యత, సామాజిక అవగాహన, సామాజిక అభివృద్ధి తదితర అంశాలపై శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా క్యాంపు కమాండెంట్

గణేష్ గొదం గవే మాట్లాడుతూ...... కేడేట్లు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ప్రతి క్యాడేట్ దేశానికి ఉపయోగపడే విధంగా క్రమశిక్షణ, సేవా భావంతో మెలగాలని దేశ సమగ్రతకు, దేశ రక్షణకు బాల్యం నుంచే ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎన్ సి సి క్యాడేట్లు అయినందుకు మీరు గర్వ పడాలని మీ సేవలతో దేశానికి గర్వకారణంగా నిలవాలని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేడేట్లలోని అంతర్గత శక్తులను వెలికి తీసి వారి అభిరుచులను ఆసక్తులను గుర్తించి వారిలో దాగున్నా సృజనాత్మకతకు మెరుగులు దిద్దుతున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్సిసి క్యాంపు అడ్జటెంట్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు,సబ్ లెఫ్టెంట్ మల్లికార్జున రెడ్డి,థర్డ్ ఆఫీసర్లు మస్తానయ్య, కొండారెడ్డి,విద్యా సాగర్, అరోరా, సాయి శంకరి,దివ్య, పి ఐ స్టాఫ్ వైకుంఠం చీఫ్ ఇన్స్ట్రక్టర్, పెట్టీ ఆఫీసర్లు రంజన్, లోకేష్, లక్ష్మణ్, దీపక్,వెంకటేష్, రమణారావు, నవీన్, ఈశ్వర రావు, ఆఫీస్ సూపరింటెండెంట్ ముకుంద సాగర్, షిప్ మోడలింగ్ ఇన్స్ట్రక్టర్ రామన్, వివిధ కళాశాలలు, పాఠశాలల ఎన్ సి సి కేడేట్లు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య పాత్రికేయులను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం









**కావలి పెన్ పవర్ మే 4**

కావలి పట్టణంలో పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా శనివారం సాయంకాలం స్థానిక మున్సిపల్ ప్లాట్స్ లో ఉన్న ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తటవర్తి రమేష్ మరియు వారి కమిటీ సభ్యులు వారి కార్యాలయంలో కావలి పట్టణంలో పాత్రికేయులుగా పనిచేయుచున్న ఆర్యవైశ్య పాత్రికేయులను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షులు తటవర్తి రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా పనిచేస్తూ ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడుతున్న పాత్రికేయులను ఈ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా దీనిని సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని నీతి, నిజాయితీగా సమాజంలో ఉండే చెడును అధికారులకు తెలియజేస్తూ, వారి సమస్యలపై పోరాడుతూ నిరంతరము శ్రమించే వ్యక్తులే ఈ పాత్రికేయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తల్లిదండ్రులను గురువులను గౌరవించడం నేర్చుకోవడం మంచిది

## ఆర్యవైశ్య విద్యార్థుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సహకాలు అందించిన కావలి ఆర్యవైశ్య సంఘం.



**కావలిపెన్ పవర్. మే 4:**

కావలి పట్టణంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులైన తటవ ర్తి రమేష్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కార్యాలయంలో ఆర్యవైశ్య విద్యార్థులైన పదో తరగతిలో మెరిట్ సాధించి ప్రతిభను కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్లో మంచి మార్కులు సాధించి ఘనత తెచ్చిపెట్టిన ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు కావలి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఆర్యవైశ్య భవన్లో పాల్గొన్నారు. ఒక వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ నుంచి ఒక క్రమశిక్షణ కలిగి సైనికుడిలా చదువుతూ ఉంటే ఆ చదివే వారిని ఒక ఉన్నత స్థాయికి తీసుకు వెళుతుందని ఆ చదివే ఆ విద్యార్థి యొక్క సంపద,ఆస్తి, ఐశ్వర్యము అవుతుందని ఆ చదువుని ఎవరు కూడా ఈ ప్రపంచంలో దొంగలింపలేరని వారు తెలిపారు. చిన్న వయసు నుండి తల్లిదండ్రులకు విధేయత చూపిచ్చు గురువులను గౌరవిస్తూ క్రమశిక్షణ కలిగిన విద్యార్థిగా మంచి లక్షణాలు కలిగి మంచి ప్రవర్తన కలిగి జీవించాలని విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి తెలిపారు. అలాగే విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు హితబోధ చేశారు. పిల్లలను ఎక్కువ సమయం చదువుని కేటాయించే విధంగా వారిపై ఉపాధ్యాయులే కాకుండా తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించాలని పిల్లలకు మంచి భవిష్యత్తును అందించాలని వారు తెలిపారు. చదువుల తల్లి విద్యార్థినీ విద్యార్థులకు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని వాళ్ళని ఆశీర్వదించారు. అలాగే ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం తరఫున ఇలాంటి చేయూతని ఇవ్వడం గొప్ప కార్యము అని వారు ఆర్యవైశ్య సంఘం నాయకులను ప్రశంసించారు. విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి ఉన్నత స్థితిలో ఉండాలని అలాగే గురువులకు చదువుకున్న పాఠశాలలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వారు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు తటవర్తి రమేష్ మాట్లాడుతూ, కావలి పట్టణ ఆర్యవైశ్య విద్యార్థిని విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం ఎప్పుడు పేదవారికి తోడుగా ఉంటుందని ఆర్యవైశ్యులు అన్ని రంగాలలో రాణించాలని,మా కమిటీ సభ్యులు అందరూ కలిసి ఒక నిర్ణయం తీసుకొని ఇటువంటి ప్రోత్సాహాకాలు ఆర్యవైశ్యులకి ఇవ్వడం ద్వారా వారు ఇంకా ఉన్నత చదువులు చదివేందుకు చేయూతనవుతుందని తెలిపారు. ప్రతి ఆర్యవైశ్యవిద్యార్థిని, విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయాలని కష్టపడి ఇష్టముతో చదువుకోవాలని రాబోయే రోజుల్లో మంచి ఉన్నత ఉద్యోగాల్లో మిమ్మల్ని చూడాలని ఆ ఆశ నాకు ఉందని వారు తెలిపారు. అనంతరం మా ఆర్యవైశ్య సంఘం తరపున పేద ఆర్యవైశ్యులకు చదువు కొరకు సహాయం చేసేందుకు మేము సిద్ధంగా ఉన్నామని విద్యార్థినీ, విద్యార్థులు కూడా భవిష్యత్తులో మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆ దేవుడు మీకు ఎప్పుడు తోడుగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కమిటీ సభ్యులు వి.వి. సునీల్ కుమార్ గుప్తా, ఓరుగంటి రామకృష్ణ, గాదం శెట్టి మధుసూదన్, కావలి పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విజయవాడలో ఈదురుగాలులతో భారీ వర్షం



**విజయవాడ, పెన్ పవర్. మే 4**

నగరంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది. పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. చాలా రోజులుగా వేసవి ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న విజయవాడ వాసులకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది. విజయవాడలోని మొగల్రాజపురం, పటమట ప్రాంతాల్లో భారీ వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచింది. పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలోకి వర్షపు నీరు చేరింది. భారీవర్షాల వల్ల ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డును మూసివేశారు. శ్రీకనకదుర్గానగర్ గుండా భక్తులు రాకపోకలు కొనసాగించేలా ఏర్పాట్లు చేశారు. పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లోనూ భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు కొన్ని చోట్ల చెట్లు రోడ్లపై పడ్డాయి. ఉయ్యూరు-కాటూరు రోడ్డుపై చెట్టు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కృష్ణా జిల్లాలో భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. వరి, మొక్కజొన్న, అరటి పంటలకు తీవ్ర నష్టం జరిగింది.

# వి యస్ యు లో ఘనంగా ప్రారంభమైన జాతీయ స్థాయి పురుషుల సాఫ్ట్ బాల్ టోర్నమెంట్

## -ముఖ్యఅతిథిగా హాజరైన శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు.

**వెంకటాచలం, (పెన్ పవర్) మే 04**

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహిస్తున్న అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ పురుషుల విభాగ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభ వేడుకకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ శ్రీ అనిమిని రవి నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన 97 టీమ్ లు మొత్తం 93 మ్యాచ్ లలో నాక్ అవుట్ దశలో పోటీ పడి నాలుగు టీమ్ లు లీగ్ దశకు చేరుకుంటాయి. తొలిరోజు 30 మ్యాచ్ లు జరగ్గా ఐదు రోజుల పాటు ఈ టోర్నమెంట్ జరగనుంది. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ..... విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన మహిళల సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ అద్భుతంగా ముగిసిందని, దేశం నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు ఈ క్యాంపస్‌లో తమ ప్రతిభను నిరూపించడం గర్వకారణం అని అన్నారు. వారు చూపిన ఆటతీరు, క్రమశిక్షణ, స్పోర్ట్స్‌మన్‌షిప్ ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలిచాయని, ఇప్పుడు పురుషుల టోర్నమెంట్‌కు శ్రీకారం చుడుతున్న తరుణంలో, అదే శ్రద్ధతో, అదే ప్రతిభతో జట్లు ఆడాలని ఆశిస్తున్నానన్నారు. క్రీడలు కేవలం గెలుపో ఓటమో కాదని, అవి వ్యక్తిత్వ వికాసానికి పునాదులని, ఈ పోటీలు విద్యార్థుల్లో ప్రామాణికత, నాయకత్వం, జట్టు సామరస్యం వంటి మౌలిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. ఇటువంటి జాతీయ స్థాయి పోటీల నిర్వహణ ద్వారా నెల్లూరు జిల్లాకు దేశ క్రీడా పటంలో ప్రత్యేక స్థానం దక్కుతుందని ఆయన ఆశించారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్పోర్ట్స్






అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ శ్రీ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ..... ఈ తరహా టోర్నీలు రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించడమే కాకుండా వారి సామర్థ్యాన్ని దేశానికి చూపించే వేదికలని అన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్రీడల రంగంలో విస్తృత ప్రణాళికలతో ముందుకెళ్తోందని, రాష్ట్రానికి ప్రతిష్ట తీసుకొచ్చే క్రీడాకారులను తయారు చేయడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ పోటీలో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన అన్నారు. ఈ క్రీడా పోటీలు వర్సిటీ ఇన్ ఛార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, వర్సిటీ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, వివిధ యూనివర్సిటీల కోచ్ లు, అంపైర్ లు, రిఫరీల పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

# ఇదేం వంటకం రా నాయినా... అక్కడ కూరల్లో మసాలాకు బదులు మట్టి వేస్తారట






ప్రస్తుత రోజుల్లో మసాలే లేనిదే ముద్ద దిగని వారు లోకంలో చాలా మంది ఉన్నారు. వెల్లుల్లి.. అల్లం... దాల్చిన చెక్క.. మసాలా దినుసులను దట్టంగా కూరకు పట్టిస్తే.. నా సామిరంగా ఆ రుచే వేరు..ఇక ఆ వీధిలోని వారందరూ పిన్ని... అత్త అని వరుసలు కలుపుతూ.. భోజనం వేళకు ఆ ఇంటికి వాలిపోతారు. కాని ఓ దీవిలో నివసించే ప్రజలు మసాలా దినుసులకు బదులు మట్టితో కూరలు చేస్తారట.. ఏమిటి మట్టితో కూరలు అని అనుకుంటున్నా.. ఇది నిజమండి.. అది కాస్త పర్యాటక ప్రదేశం కావడంతో టూరిస్టులు కూడా ఆ వంటకాలను లొట్టలేసుకుకొని లాగించేస్తారట.. కూరల్లో మట్టి విషయం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. . . .

ఇండియన్ వంటకాల్లో మసాలకు ఉన్న స్థానం ప్రత్యేకం. నాన్ వెజ్ వంటలకు ఘాటైన మసాలా వేస్తే వాసన వీధి చివర వరకూ వెళ్లాల్సిందే. ఒక్క నాన్ వెజ్ ఏంటి.. వెజ్ కర్రీస్ లో కూడా మసాలాలు వేస్తే ఆ రుచే వేరు. చాలామంది మసాలు లేకుండా ఏ వంట వండరేమో కదా..వివిధ దేశాల ప్రజలు వారి వారి రుచికితగ్గట్లు మసాలను తమ వంటకాల్లో దట్టిస్తుంటారు. కాని ఓ దీవి ప్రజలు కూరల్లో మసాలాకు బదులు మట్టి వేసి వండుతారట.

ఆ దీవిలో ఆహార కొరత లేదు. ఏవి తినాలన్నా లభిస్తాయి. కానీ అక్కడి ప్రజలు మట్టిని తింటారు. అంటే... భోజనం బదులు మట్టిని తింటారని కాదు... వారు వండే వంటల్లో పోపులు, సుగంధ ద్రవ్యాల బదులు మట్టిని వాడుతారు. అదే వారికి ఎంతో టేస్టీగా ఉంటుంది. నిజానికి అది తినదగ్గ మట్టే. ఎందుకంటే... ఆ దీవిలో ఓ రంగుల పర్వతం ఉంది. చూడటానికి ఎంతో అందంగా ఉంటుంది. పర్వతాన్ని మొత్తం తినవచ్చు. ప్రపంచంలో తినదగ్గ పర్వతం అది ఒక్కటే. అదాని అసలు పేరు హెూర్మజ్ దీవి ఇరాన్ పక్కన పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో... సముద్రంలో ఉంటుంది. ఇరాన్ తీరానికి 8 కిలోమీటర్ల దూరంలో కనిపిస్తుంది.


ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ఈ ఐలాండ్‌లోని పర్వతాలు వివిధ వర్ణాల్లో కనిపిస్తూ కనువిందు చేస్తాయి. అందుకే ఈ ప్రాంతాన్ని రెయిన్‌బో ఐలాండ్ అని కూడా అంటారు.. ఇక్కడి ఒక్కో రంగు పర్వతం ఒక్కో రుచిగల మట్టిని కలిగి ఉంటుందట. దీంతో స్థానిక ప్రజలు ఈ పర్వతాల మట్టిని మసాలా దినుసులు కలిపినట్టు కలిపేసి.. వంటల్లో వేస్తారు.. ఇక్కడి మట్టిలో ఐరన్‌తోపాటు 70 రకాల ఖనిజాలున్నాయట. దీంతో ఈ మట్టి మసాలాలు రుచికరంగా ఉండటమే కాదు.. ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని స్థానికులు అంటున్నారు.

ఈ ఐలాండ్‌లోని పర్వతాల్లో ఖనిజాలు నిక్షిప్తమై ఉన్నాయని, అవే కాలక్రమంలో మట్టిలో కలిసిపోయాయని భౌగోళిక శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే, మట్టికి రుచి ఉండటం ఆశ్చర్యకరమైన విషయమన్నారు. ఇక్కడి ప్రజలు ఆ రుచిని గుర్తించి వంటల్లో ఉపయోగిస్తున్నారని వెల్లడించారు. ఈ రంగురంగుల పర్వతాలను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే పర్యటకులు వస్తారు. వారు కూడా హర్ముజ్ ఐలాండ్ ప్రత్యేక వంటలను రుచి చూసి ఫిదా అవుతుంటారు. ఆ దీవికి పర్యాటకులు వెళ్తే రకరకాల వంటలు టేస్ట్ చూడవచ్చు. కచ్చితంగా అవి ప్రత్యేక రుచితోనే ఉంటాయి. ఎందుకంటే... ఆ తినదగ్గ పర్వత మట్టి ప్రత్యేకత అది. మనం వంటల్లో సుగంధ ద్రవ్యాల్ని ఎలా చేర్చుతామో... వాళ్లు అలా... రకరకాల రంగుల మట్టిని వంటల్లో వేస్తారు. సువాసన, అదిరిపోయే రుచి వస్తుంది. ఆ రంగుల మట్టిలో కొన్ని రంగులు పుల్లగా ఉంటాయి... కొన్ని తియ్యగా ఉంటాయి. టూరిస్టులు వెళ్లినప్పుడు తాజా చేపల్ని పట్టి... వాటిని వండి... ఆ మట్టిని వేసి... సెర్వ్ చేస్తారు. అది పర్యాటకులకు బాగా నచ్చుతుంది. వాళ్లు తయారుచేసే ఓ రకమైన సాస్‌ని రెండు రోజులు ఎండలో ఉంచుతారు. తర్వాత దానితో సురాగ్ ( భోజనం వండుతారు. అది చాలా కలర్‌ఫుల్‌గా ఉంటుంది. ఇరాన్‌తోపాటూ... విదేశీ పర్యాటకులకు అది ఎంతో ఇష్టం.

ఆ పర్వతం విచిత్రంగా కనిపిస్తుంది. ఆ పర్వతంలో తెలుగు, ఎరుపు, గ్రీన్, బ్రౌన్, ఎల్లో, బీజ్, గోల్డ్ ఇలా చాలా రంగులుంటాయి. అది ఓకే గానీ మట్టిని తింటే ఏమీ కాదా అనే డౌట్ మనకు ఉండొచ్చు. భౌగోళికంగా చూస్తే... నిజానికి అది మట్టి కాదు. అవన్నీ రకరకాల ఖనిజాలు. అందులో ఉప్పు కూడా ఉంటుంది. అందువల్లే అవి కలిపిన ఆహారం ఆరోగ్యకరమైనదిగా తేల్చారు. 60 కోట్ల సంవత్సరాల కిందట... ఈ దీవి పూర్తిగా సముద్రంలో ఉండేది. 50వేల సంవత్సరాల కిందట భూకంపాల వల్ల ఇది సముద్రం నుంచి పైకి లేచింది. అక్కడి సముద్ర తీరాలు కూడా కాలుష్యం లేకుండా చూడచక్కగా ఉంటాయి. అక్కడికి వెళ్లిన వాళ్లు తమతో అక్కడి మట్టిని కొనుక్కొని తెచ్చుకోవచ్చు. ఇందుకోసం బాటిళ్లలో మట్టిని అమ్ముతారు. కూర్చొని తింటే కొండలైనా కరిగిపోతాయంటారే... అందుకు ఈ దీవే బెస్ట్ ఎగ్జాంపుల్. ఆ రంగుల పర్వతం క్రమక్రమంగా తరిగిపోతోంది. అందువల్ల ఈ దీవి ప్రత్యేకతను కాపాడేందుకు ఇరాన్ పర్యావరణ డిపార్ట్‌మెంట్ ప్రయత్నిస్తోంది. భవిష్యత్ తరాలకు కూడా ఇది ప్రత్యేకతను పంచేలా చర్యలు తీసుకుంటోంది.

# వ్యాయామంతో ప్రయోజనాలు పురుషుల కంటే మహిళలకే ఎక్కువట!

- అమెరికన్ కార్డియాలజీ జర్నల్ లో ఆసక్తికర అధ్యయనం
- వ్యాయామం వల్ల మహిళల్లో మరణ ముప్పు 24 శాతం తగ్గుతోందని వెల్లడి
- పురుషుల్లో అది 15 శాతమేనని వివరణ



ఆడ, మగ అని కాకుండా ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం తప్పనిసరి. దేహం ఆరోగ్యంగా, సాఫీగా తన జీవక్రియలను నిర్వర్తించడానికి, బలంగా తయారవడానికి వ్యాయామం తోడ్పడుతుంది. అయితే, జర్నల్ ఆఫ్ ద అమెరికన్ కాలేజ్ ఆఫ్ కార్డియాలజీలో ప్రచురితమైన ఓ కథనం ఆసక్తికర అంశాలను వెల్లడించింది. వ్యాయామం వల్ల పురుషుల కంటే మహిళలకే ఎక్కువ ప్రయోజనాలు కలుగుతున్నాయని ఆ అధ్యయనం చెబుతోంది. ట్రెడ్ మిల్ పై వాకింగ్ చేయడం, స్పోర్ట్స్ లో పాల్గొనడం, రన్నింగ్ చేయడం వంటి ఎక్సర్ సైజులు పురుషులు, స్త్రీలు సమానంగా చేసినా... మహిళలకే అధిక లాభం కలుగుతోందట. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల మహిళల్లో అకాల మరణం ముప్పు 24 శాతం తగ్గుతుండగా... అంత సమయం పాటు వ్యాయామం చేసిన పురుషుల్లో అకాల మరణం ముప్పు 15 శాతం మాత్రమే తగ్గుతోందని అధ్యయనంలో పేర్కొన్నారు. నిత్యం వ్యాయామం చేసే మహిళల్లో గుండెపోటు, పక్షవాతం సమస్యలతో మరణించే ముప్పు 34 శాతం తగ్గుతుండగా, నిత్యం వ్యాయామం చేసే పురుషుల్లో ఇది కేవలం 14 శాతం మాత్రమేనని పరిశోధకులు వివరించారు.

మహిళలు వారానికి 140 నిమిషాల పాటు వ్యాయామం చేస్తే అకాల మరణాల నుంచి 18 శాతం ముప్పు తప్పించుకుంటుండగా, అదే స్థాయిలో ముప్పు తప్పించుకోవడానికి పురుషులు 300 నిమిషాల పాటు, అంతకంటే ఎక్కువ సమయం పాటు వ్యాయామం చేయాల్సి వస్తుందట. ఎక్సర్ సైజుల్లో రకాలు, వ్యాయామ వేగం, వ్యాయామ సమయం... ఇలా అన్ని విధాలుగా చూసినా మహిళలకే అత్యధిక లాభం కలుగుతున్న నేపథ్యంలో... మహిళలు ఏ కొంచెం తీరిక దొరికినా వాకింగ్ చేయడమో, ఇంట్లోనే ఉండి తోట పని చేసుకోవడమో చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. తక్కువ సమయంలోనే మహిళలు ఎక్కువ ప్రయోజనం పొందే వీలుండడంతో మహిళలు వ్యాయామానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతున్నారు.

# భారత్‌తో యుద్ధం వస్తే.. నాలుగు రోజుల్లోనే పాక్ ఖేల్ ఖతం





**హైదరాబాద్ పెన్ పవర్:** మందుగుండు సామగ్రి ఖతం ఢిల్లీ: పాకిస్తాన్ను ఆయుధాల కొరత వెంటాడుతోంది. తమ వద్ద 130 అణుబాంబులు ఉన్నాయని బయటికి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న దాయాది దేశానికి భారత్తో యుద్ధం అనివార్యం అయితే సరిగ్గా నాలుగు రోజులకు సరిపడే మందుగుండు సామాగ్రి లేదట. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న డిమాండ్ తో ఆయుధ సంపత్తి పెంచడంలో పాకిస్తాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు ఇబ్బంది ఎదుర్కొంటున్నాయి. దీనికి అదనంగా ఉక్రెయిన్తో కుదుర్చుకున్న ఒప్పందం పాక్ యుద్ధ నిల్వలను మరింత తుడిచిపెట్టింది. భారత్ పోరాడేందుకు ఆ దేశం ఎక్కువగా ఫిరంగులు, సాయుధ విభాగాలపై ఆధారపడుతుంది. అయితే ఎం 109 హెూవిట్జ్ ర్లకు కావాల్సిన 155ఎంఎంషెల్స్, బీఎం – 21 సిస్టమ్స్ కావాల్సిన 122ఎంఎం రాకెట్స్ పాక్ ఆర్మీ వద్ద చాలా తక్కువగా ఉన్నాయి. ఈ విషయమై పాకిస్తాన్ సైనిక నాయకత్వం తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు, రెండు రోజుల క్రితం జరిగిన ఆ దేశ కోర్ కమాండర్ల సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.

# మిస్ వరల్డ్ పోటీలు..హైదరాబాద్ చేరుకున్న బ్రెజిల్ బ్యూటీ జెస్సికా



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో ప్రపంచ సుందరీమణుల సందడి మొదలైంది. మే10న హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈక్రమంలో ప్రపంచ అందగత్తెలు ఒక్కొక్కరుగా హైదరాబాద్ కు చేరుకుంటున్నారు. ఈ కంటెస్ట్ లో పాల్గొనేందుకు బ్రెజిల్ సుందరి జెస్సికా స్కాండుజ్ పెడ్రోసో ఆదివారం (మే4) శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అధికారుల బృందం సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. మిస్ వరల్డ్ 2025 పోటీలకు హైదరాబాద్ రెడీ అయ్యింది. మే 10నుంచి మే 31 వరకు ఈ పోటీలు జరగనున్నాయి. మూడు వారాలపాటు 120 దేశాలకు చెందిన అందగత్తెలు హైదరాబాద్ లో సందడి చేయనున్నారు. ఈ పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసింది. తొలిసారి హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు జరుగుతున్నాయి. గచ్చిబౌలీ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. మే 31న ఫైనల్స్ ఉంటాయి. ఈ పోటీల్లో పాల్గొనే బ్యూటీలు మే 8లోపు హైదరాబాద్ చేరుకోనున్నారు. తొలిసారి హైదరాబాద్ లో జరగనున్న ఈ అందాల పోటీల్లో పాల్గొనేందుకు ప్రపంచ నలుమూలల నుంచి వివిధ దేశాల సుందరీమణులు, వారి ప్రతినిధులు పాల్గొంటారు.

# ఇస్రో మరో మైలురాయి..ISSకు భారత వ్యోమగామి.. ఎంతకాలం అక్కడ ఉంటారంటే




**హైదరాబాద్ పెన్ పవర్:** అంతరిక్ష ప్రయోగాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) అనేక మైలురాళ్లను సాధించింది.అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం పురోగతి, జాతీయ ప్రయోజనాల కోసం ఆరు దశాబ్దాలుగా ఇస్రో కృషి చేస్తోంది. ఈ క్రమంలో ఇస్రో మరో ముందడుగు వేసింది. ఇస్రోకు చెందిన వ్యోమగామి శుభాన్షు శుక్లాను అంతరిక్షంలోకి పంపుతోంది. నాసా,ఇస్రో భాగస్వామ్యంలో ISRO వ్యోమగామిని అంతరిక్ష కేంద్రానికి పంపుతోంది. మే 29న ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించే ఫాల్కన్ 9 స్పేస్ నౌకలో శుక్లా నింగిలోకి దూసుకెళ్లనున్నారు. భారత కాలమానం ప్రకారం గురువారం రాత్రి 10.33 గంటలకు మరో ముగ్గురు సిబ్బందితో కలిసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానిక చేరుకుంటారు.

స్పేస్ఎక్స్‌కు చెందిన ఫాల్కన్9 స్పేస్?క్రాఫ్ట్ ద్వారా మూడో మానవ అంతరిక్ష ప్రయాణం. పోలాండ్, హంగేరీ నుంచి అంతరిక్షంలో బస చేసే మొదటి వ్యోమగాములను ఫాల్కన్ 9 స్పేస్ క్రాఫ్ట్ తీసుకెళుతోంది.

గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా గగన్‌యాన్ సిబ్బందిలో ఒకరు. ఆక్సియం మిషన్ లో భాగంగా మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి శుభాన్షు శుక్లా ISS లో 14 రోజులు పాటు గడపనున్నారు. ఆక్సియం మిషన్ 4 (Ax4) పైలట్ గా శుక్లా వ్యవహరిస్తారు. మైక్రోగ్రావిటీ పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యంతో శుక్లా అంతరిక్షంలో ఏడు ప్రయోగాలు చేయనున్నారు. ఈ మిషన్ లో శుక్లతో పాటు నాసా మాజీ వ్యోమగామి పెగ్గీ విట్సన్ ,పోలాండ్ కు చెందిన యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ESA) ప్రాజెక్ట్ వ్యోమగామి స్లావోస్జ ఉజ్నాన్ స్కీ, హంగేరికి చెందిన విస్నివ్ స్కీ టిబోర్ కాపు ఉన్నారు. పెగ్గీ వాణిజ్య మిషన్‌కు నాయకత్వం వహిస్తారు. మిగతా ఇద్దరు మిషన్ నిపుణులు.వీరు సైన్స్, ఔట్రీచ్,వాణిజ్య కార్యకలాపాలతో కూడిన ఒక మిషన్‌ను నిర్వహిస్తారు. మరోవైపు భారత్ కూడా సొంత స్పేస్ స్టేషన్ ను కలిగి ఉండాలని ప్రయోగాలు చేస్తోంది. 2035 నాటికి సొంతఅంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలని, 2047నాటికి చంద్రునిపైకి వ్యోమగాములను పంపాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## పాక్ కౌంటర్ ఎటాక్.. భారత నౌకలకు తమ ఓడరేవుల్లో నో ఎంట్రీ!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉగ్రవాదానికి సపోర్ట్ చేస్తున్నందుకు పాకిస్తాన్ నుంచి డైరెక్ట్‌గా, ఇన్‌డైరెక్ట్‌గా వచ్చే దిగుమతులపై బ్యాన్ విధిస్తూ భారత్ ఆర్డర్స్ జారీ చేసిన సంగతి తెలిసిందే. దీంతో పాకిస్తాన్ రివర్స్ గేర్ వేసింది. భారత జెండా ఉన్న నౌకలు తమ పోర్టులను ఉపయోగించుకోవడాన్ని బ్యాన్ చేస్తున్నట్లు అనౌన్స్ చేసింది. అంతేకాదు, భారత్ నుంచి దిగుమతి చేసుకునే కొన్ని వస్తువులపై కూడా బ్యాన్ చేస్తున్నట్లు చెప్పింది. పాక్ నౌకలు కూడా ఇండియాలోని పోర్టులకు వెళ్లడానికి వీల్లేదని అక్కడి పెద్ద అధికారులు రూల్స్ పెట్టారు. న్యూఢిల్లీతో కొనసాగుతున్న టెన్షన్ల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పాకిస్తాన్ సముద్ర వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది.

**పాకిస్తాన్‌పై మరిన్ని ఆంక్షలు**

పాకిస్తాన్ నుంచి వచ్చే దిగుమతుల మీద బ్యాన్ విధిస్తున్నట్లు భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ శనివారం ఒక నోటిఫికేషన్ రిలీజ్ చేసింది. పాకిస్తాన్ నుంచి మన దేశానికి వచ్చే అన్ని రకాల ప్రోడక్ట్స్‌కు ఈ బ్యాన్ వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ క్లోజ్ చేసింది. ఆ దేశ జెండాతో ఉన్న షిప్స్ ఇండియన్ పోర్టుల్లోకి రాకుండా సెంట్రల్ గవర్నమెంట్ బ్యాన్ విధించింది. మర్చెంట్ షిప్పింగ్ చట్టం, 1958లోని 411 సెక్షన్ ప్రకారం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ రూల్స్ వెంటనే అమల్లోకి వస్తాయని చెప్పింది. అటు ఇండియన్ షిప్స్ కూడా పాకిస్తాన్ పోర్టుల్లోకి వెళ్లకూడదని తేల్చి చెప్పేసింది. ఇదివరకే పాకిస్తాన్ ఫ్లైట్స్‌కు మన ఎయిర్‌స్పేస్‌ను క్లోజ్ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఆ దేశం నుంచి ఇండియాకు వేర్వేరు మార్గాల్లో వచ్చే అన్ని రకాల లెటర్స్, పార్సిల్స్ రవాణాను కూడా ఆపేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ అనౌన్స్ చేసింది. 2019లో పుల్వామా టెర్రరిస్ట్ అటాక్ తర్వాత పాకిస్తాన్ దిగుమతులపై 200శాతం ట్యాక్స్ వేసింది సెంట్రల్ గవర్నమెంట్. దాంతో అవి చాలా వరకు తగ్గిపోయాయి. పహల్గామ్ టెర్రరిస్ట్ అటాక్, బోర్డర్‌లో కవ్వింపు చర్యల నేపథ్యంలో ఇప్పుడు ఇతర దేశాల ద్వారా పాకిస్తాన్ నుంచి వచ్చే దిగుమతులను కూడా ఆపేసింది. దీంతో ఇండియాకు ఎక్స్‌పోర్ట్స్‌పైనే ఆధారపడుతున్న పాకిస్తాన్‌లోని కొన్ని ఇండస్ట్రీలపై బాగా ఎఫెక్ట్ పడే ఛాన్స్ ఉండడంతో ఆ దేశం రివర్స్ యాక్షన్ తీసుకుంటోంది.

## డీజీపీపై తీవ్ర వ్యాఖ్యలు.. ప్రపంచ యాత్రికుడు అన్వేష్ పై కేసు



**హైదరాబాద్ పెన్ పవర్:** కాలం మారింది. ప్రజలు ఎంచుకునే మాధ్యమాలు మారుతున్నాయి. మీడియాను హైజాక్ చేసిన సోషల్ మీడియా ఎంట్రీ తర్వాత.. వెలుగులోకి వస్తున్న సమాచారం రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. మన చుట్టూ జరిగే చాలా అంశాలకు సంబంధించిన వివరాల కంటే వ్యాఖ్యానాలు ఎక్కువ అవుతున్నాయి. వ్యాఖ్యానం తప్పు కాదు. కాకుంటే.. నోటికి వచ్చినట్లుగా చెబుతూ.. చెప్పాల్సిన సమచారానికి భిన్నంగా వివరాలు అందించటంతోనే అసలు చిక్కంతా. ప్రపంచ యాత్రికుడు ట్యాగ్ తో దేశ దేశాలు తిరుగుతూ.. తనదైన విలక్షణ మాడ్యులేషన్ తో స్వల్ప వ్యవధిలోనే పేరు ప్రఖ్యాతుల్ని సొంతం చేసుకున్న యూట్యూబర్ అన్వేష్.ఇటీవల కాలంలో ఇతగాడు చేస్తున్న వ్యాఖ్యలు.. తనకు తెలిసిన సమాచారాన్ని తెలిసినట్లుగా కాకుండా.. నోటికి వచ్చినట్లుగా వివరాలు అందిస్తున్న తీరు విమర్శలకు గురి చేస్తోంది. అదే సమయంలో అతడిపై కేసులు నమోదు చేసేలా చేస్తోంది. తాజాగా అలాంటి ఉదంతమే మరొకటి చోటు చేసుకుంది. అన్వేష్ పై తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. తెలంగాణ డీజీపీ జితేందర్.. మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి.. ఐఏఎస్ అధికారులు శాంతకుమారి.. దానకిశోర్.. వికాస్ రాజు తదితరులు హైదరాబాద్ మెట్రోలో బెట్టింగ్ యాప్ ల ప్రచారం పేరుతో రూ.300 కోట్లు కొట్టేశారంటూ ఓ వీడియో ద్వారా తప్పుడు ప్రచారం చేసిన వైనంపై సైబర్ పోలీసులు సుమోటోగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ప్రజల్లో గందరగోళాన్ని క్రియేట్ చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ అధికారుల చట్టబద్ధమైన సంస్థల ప్రతిష్టను దెబ్బ తీయటం.. పరువుకు భంగం వాటిల్లేలా వీడియోలు చేయటాన్ని తీవ్రంగా పరిగణిస్తూ.. కేసు నమోదు చేశారు. తప్పుడు సమాచారానని వ్యాప్తి చేసేలా వీడియో కంటెంట్ క్రియేటర్ మీద చర్యలు తీసుకోవటానికి సైబర్ పోలీసులు సమాయుత్తమవుతున్నారు.

## 'రిచ్ డాడ్.. పూర్ డాడ్' రచయిత వైరల్ పోస్టు



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచంలో ఉన్న పుస్తకాల్లో తప్పనిసరిగా చదవాల్సిన పుస్తకాల జాబితాలో ఉండే ఒక పుస్తకం రిచ్ డాడ్ పూర్ డాడ్. ఈ పుస్తకం బోలెడన్ని భాషల్లో లభ్యమవుతంది. నిజానికి పుస్తకం ద్వారా 'రాబర్ట్ కియోసాకి' ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయ్యారు. ఈ పుస్తకానికి ముందు.. తర్వాత పలు బుక్స్ రాసినప్పటికి ఈ పుస్తకం పొందినంత ఆదరణ మరే పుస్తకం పొందలేదనే చెప్పాలి. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన ఒక సుదీర్ఘ పోస్టు పెట్టారు. సోషల్ మీడియాలో షేర్ చేసుకున్న ఈ పోస్టు చదివినంతనే టెన్షన్ పుట్టేయటం ఖాయం. వైరల్ గా మారిన ఈ పోస్టులో ఆయన పలు కీలక అంశాల్ని ప్రస్తావించారు. భయపెడుతూనే బెదిరిపోవద్దన్న సందేశాన్ని ఇచ్చిన ఆయన పోస్టును చదవాల్సిందే. రానున్న రోజుల్లో చోటు చేసుకునే పరిణామాలు.. వాటి కారణంగా ఎలాంటి పరిస్థితులు ఎదురు కానున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా వచ్చే అవకాశాల గురించి చర్చించారు. ఇంతకూ ఆయన ఏమన్నారంటే.. "ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. మార్కెట్ క్రాష్ అవుతాయి. గుర్తుంచుకోండి. అయితే.. వీటికి భయపడాల్సిన అవసరం లేదు. దేనికైనా సిద్ధంగా ఉండండి. దీన్నో అవకాశంగా తీసుకోండి. మార్కెట్ పతనం అయ్యే వేళ.. చాలా తెలివిగా పెట్టుబడులు పెట్టాలి. ఆ సమయంలోనే నిజమైన ఆస్తులు అమ్మకానికి వస్తాయి. అనేక కారణాలతో మార్కెట్లు అల్లకల్లోలం సంభవిస్తుంది. ఆర్థిక సంక్షోభాన్ని తిప్పి కొట్టేందుకు.. అభ్యాసంగా మార్చుకోవాలి" అని వివరించారు. ఈ సందర్భంగా ఆయనో ఆసక్తికర ప్రశ్నను సంధించారు. బిట్ కాయిన్ విలువ 300 డాలర్లకు పతనమైతే బాధ పడతారా? సంతోషిస్తారా? అని ప్రశ్నిస్తూ.. 'ఇదే జరిగితే బిట్ కాయిన్ లో పెట్టుబడి పెట్టేందుకు ఒక చక్కటి అవకాశం అవుతుంది. ఆర్థిక మాంద్యం గురించి ప్రజలు సిద్ధంగా ఉండాలి. మార్కెట్లు క్రాష్ అయ్యే వేళలో వారెన్ బఫెట్ మాదిరి ఆలోచించి.. పెట్టుబడులు పెట్టాలి" అంటూ సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖుల కొటేషన్లను తన పోస్టుకు జోడించటం గమనార్హం. సంక్షోభంలో అవకాశాల్ని సొంతం చేసుకోవచ్చన్న విషయాన్ని గుర్తించాలన్న ఆయన మాటలు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని చెప్పక తప్పదు.

# టెన్షన్ పెంచుతున్న పాక్.. అణుబూచి చూపిస్తూ భారత్‌ను భయపెట్టాలని చూస్తోందా?



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ పాక్ బెదిరింపులను ఎంతమాత్రం పట్టించుకోవడం లేదు. పైగా పెహల్గాం ఘటనకు నిరసనగా ప్రతీకార చర్యలకు సిద్ధమవుతుండటంతో పాకిస్తాన్‌కు గుండెల్లో గుబులు మొదలైంది. అందుకే కవ్వింపు చర్యలను ఆపకుండా, తాజాగా రష్యాలోని పాకిస్తాన్ రాయబారి మహమ్మద్ ఖలీద్ జమాలీ భారత్‌ను అణ్వాయుధాల పేరుతో బెదిరించే ప్రయత్నం చేశాడు. న్యూఢిల్లీ తమపై దాడి చేస్తే అణ్వాయుధాలతో సహా తమ పూర్తి శక్తిని ఉపయోగిస్తామని హెచ్చరించాడు. రష్యాకు చెందిన ఆర్టీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశాడు. "భారత్‌కు చెందిన బాధ్యత లేని మీడియాలో వస్తున్న ప్రకటనలు మమ్మల్ని తప్పకుండా స్పందించేలా చేస్తున్నాయి. ఇటీవల లీకైనట్లు చెబుతున్న డాక్యుమెంట్స్‌లో భారత్ కొన్ని ప్రాంతాల్లో కచ్చితంగా దాడులు చేయబోతున్నట్లు తెలిసింది. ఆ దేశంతో యుద్ధం వస్తే మా సైన్యం సంఖ్యను చూసి భయపడమని మేము స్పష్టం చేస్తున్నాం. మా ప్రజల మద్దతుతో పాటు సంప్రదాయ, అణు బలంతో పూర్తి స్థాయిలో ప్రతిస్పందిస్తాం" అని జమాలీ అన్నాడు.పాకిస్తాన్ మద్దతుతో పహల్గామ్‌లోని బైసారన్ లోయలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం ప్రపంచవ్యాప్తంగా ఆగ్రహానికి కారణమైంది. ఆ టెర్రరిస్టులు పాకిస్తాన్ జాతీయులని తేలింది. వారిలో ఒకడు పాకిస్తాన్ మాజీ పారా కమాండో అని కూడా గుర్తించారు. ఈ ఉగ్రదాడిపై న్యూఢిల్లీ తీవ్రంగా స్పందిస్తుందని పాకిస్తాన్ బాగా భయపడుతోంది. ఇప్పటికే సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసి భారత్ ఇస్లామాబాద్‌కు భారీ షాక్ ఇచ్చింది. ఉగ్రవాదులపై, వారికి సహాయం చేసే వారిపై చర్యలు తీసుకోవడానికి భద్రతా దళాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. ఎక్కడ, ఎప్పుడు ఎలా దెబ్బ కొట్టాలో వారే నిర్ణయిస్తారని తేల్చి చెప్పారు. ఈ పరిస్థితుల్లో సైనిక చర్య కూడా ఉండవచ్చనే భయంతో పాకిస్తాన్ యుద్ధం వస్తే అణ్వాయుధాలు ఉపయోగిస్తామని పదే పదే ప్రకటనలు చేస్తోంది. గత వారం ఆ దేశ రైల్వే శాఖ మంత్రి హనీఫ్ అబ్బాసీ మాట్లాడుతూ తమ వద్ద ఉన్న ఘజన్వీ, ఘోరీ, షహీన్ క్షిపణులు, 130 అణ్వాయుధాలు భారత్ కోసమే సిద్ధంగా ఉన్నాయని ప్రకటించాడు.

# పహల్గాం తర్వాత పంజాబ్‌లో కలకలం.. పాకిస్తాన్‌తో లింకులున్న ఇద్దరు అరెస్ట్!



**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాం ఉగ్రదాడితో దేశం ఉలిక్కిపడింది. దీంతో భారత భద్రతా దళాలు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు అమృత్‌సర్‌లో పాకిస్తాన్ గూఢచర్య సంస్థలకు రహస్య సమాచారం లీక్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం సంచలనం సృష్టిస్తోంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ అరెస్టులు జాతీయ భద్రతకు సంబంధించిన కీలకమైన పరిణామంగా చూడొచ్చు. పంజాబ్ పోలీసులు అమృత్‌సర్ నుండి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారు పాకిస్తాన్ గూఢచర్య సంస్థలకు రహస్య సైనిక సమాచారాన్ని లీక్ చేస్తున్నారని వీరి పై ఆరోపణలు ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పౌరులు మరణించిన తర్వాత భద్రతా చర్యలు కట్టుదిట్టం చేసిన సమయంలో ఈ అరెస్టులు జరిగాయి. పంజాబ్ డీజీపీ పోలీసులు తమ అధికారిక ఎక్స్ అకౌంట్ ద్వారా ఈ వివరాలను విడుదల చేశారు. ఈ అరెస్టులను గూఢచర్య వ్యతిరేక చర్యగా అభివర్ణించారు. "ముఖ్యమైన గూఢచర్య వ్యతిరేక చర్యలో భాగంగా అమృత్‌సర్ రూరల్ పోలీసులు మే 3, 2025న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. వారు పాలక్ షేర్ మసీహ్, సూరజ్ మసీహ్. వారు అమృత్‌సర్‌లోని ఆర్మీ కంటోన్మెంట్ ప్రాంతాలు, ఎయిర్ బేస్‌ల రహస్య సమాచారం, ఫోటోలను లీక్ చేయడంలో వారి పాత్ర ఉందని ఆరోపణలు ఉన్నాయి. ప్రాథమిక విచారణలో ప్రస్తుతం అమృత్‌సర్ సెంట్రల్ జైలులో ఉన్న హర్‌ప్రీత్ సింగ్ ద్వారా వారికి పాకిస్తాన్ గూఢచర్య సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. అధికారిక రహస్యాల చట్టం కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తు కొనసాగుతోంది" అని వారు పేర్కొన్నారు.

దర్యాప్తు లోతుగా సాగుతున్న కొద్దీ మరిన్ని కీలక విషయాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. పంజాబ్ పోలీసులు భారత సైన్యానికి అండగా నిలుస్తారని, జాతీయ ప్రయోజనాలను కాపాడడంలో తమ కర్తవ్యానికి కట్టుబడి ఉంటారని వారు స్పష్టం చేశారు. ఈ అరెస్టులు పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరిగిన రెండవ క్యాబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ సమావేశం జరిగిన మరుసటి రోజు జరిగాయి. ప్రాణాంతకమైన దాడికి పాల్పడిన వారిని మట్టుబెట్టడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత సైన్యానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని వర్గాలు ధృవీకరించాయి. ఈ దాడిలో ఒక ఉగ్రవాది పాకిస్తాన్ స్పెషల్ సర్వీసెస్ గ్రూప్ మాజీ కమాండోగా గుర్తించారు. భారత్, పాకిస్తాన్ మధ్య నియంత్రణ రేఖ కూడా కాల్పుల ఉల్లంఘనలను చూస్తోంది. పాకిస్తాన్ దళాలు వరుసగా పదవ రోజు కూడా జమ్మూకాశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా,
పూంచ్, రాజౌరి, మెండార్, నౌషేరా, సుందర్‌బని, అఖ్నూర్ సహా అనేక ప్రాంతాలలో రెచ్చగొట్టే కాల్పుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయి. భారత సైన్యం తగిన రీతిలో స్పందిస్తోంది. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది మరణించిన కొద్దిసేపటికే, ఏప్రిల్ 24, 2025న ఈ ఉల్లంఘనలు ప్రారంభమయ్యాయి. భారతదేశం సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంతో తీవ్రమయ్యాయి.

# అతడి రక్తం నుంచి పాము విషానికి విరుగుడు.. అదెలా?



**హైదరాబాద్ పెన్ పవర్:** వినేందుకే ఒళ్లు జలదరించే ఉదంతాలు.. వాస్తవాలన్న విషయాన్ని నమ్మేందుకు కాస్త కష్టమవుతుంటుంది. ఇప్పుడు చెప్పే వ్యక్తికి సంబంధించిన వివరాలు కూడా ఆ కోవకే వస్తాయి. వందల సంఖ్యలో పాముకాట్లతోనూ.. పాము విషాన్ని క్రమపద్ధతిలో ఎక్కించుకున్న ఒక వ్యక్తి రక్తం నుంచి అమెరికా వైద్యులు విషానికి విరుగుడును డెవలప్ చేశారు. విన్నంతనే నమ్మశక్యంగా అనిపించని రీతిలో ఉండే ఈ వ్యక్తి పేరు తిమోతీ ఫ్రీడ్. ఇతడు అమెరికాలోని విస్కాన్సిన్ లో ఉంటారు.ఇతడికి విష సర్పాలు అంటే ఆసక్తి ఎక్కువ. తన ఇంట్లో పదుల సంఖ్యలో పాముల్ని పెంచుకుంటూ ఉంటాడు. ఒకవేళ.. పొరపాటున పాములు కాటు వేస్తే.. ఆ విషంతో తనకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వీలుగా.. తక్కువ మోతాదులో పాము విషాన్ని శరీరంలోకి ఎక్కించుకునేవాడు. నెమ్మది నెమ్మదిగా డోసు పెంచాడు. ఆ తర్వాతి కాలంలో పాముల చేత కాటు వేయించుకునేవాడు.అతనికి ఏమీ అయ్యేది కాదు. మొదట్లో ఇలా చేయటం షురూ చేసినప్పుడు కాస్తంత టెన్షన్ పడిన వాస్తవమేనంటూ అంగీకరిస్తారు తిమోతి. తర్వాతి దశల్లో పాము చేత కాటు వేయించుకోవటం.. విషాన్ని ఒంట్లోకి ఎక్కించుకోవటం పెద్ద విషయంగా అతనికి ఉండేది కాదు. ఈ తరహా పనుల్ని పదుల సంఖ్యలో కాదు వందల సంఖ్యలో చేసుకోవటం మరింత షాకింగ్ అంశం.18 ఏళ్ల వ్యవధిలో ఏకంగా 856 సార్లు పాముకాటు వేయించుకోవటమో.. పాము విషాన్ని ఒంట్లోకి ఎక్కించుకోవటమో చేశాడు. ఇందులో పదహారు రకాల డేంజర్ జాతులకు చెందిన పాముల విషాలు ఉన్నాయి. ఇతనికి ఉన్న ప్రత్యేక అలవాటు కారణంగా ఇతడి శరీరంలో పాము విషాన్ని సమర్థంగా ఎదుర్కొనే యాంటీబాడీలు తయారయ్యాయి. దీంతో.. ఇతగాడి గురించి తెలిసిన పరిశోధకులు.. ఇతడి రక్తాన్ని సేకరించి.. పరిశోధనలు చేశారు.

వీరి పరిశోధనల్లో తేలిందేమంటే.. అనేక రకాల పాముల విషాన్ని ఇతడి బాడీ సమర్థంగా ఎదుర్కొంటుందన్న విషయాన్ని గుర్తించారు. ఇతడు దానం ఇచ్చిన రక్తంతో సెంటీవ్యాక్స్ అనే టీకా తయారీ సంస్థ.. పాము విషానికి విరుగుడైన యాంటీ వెనమ్ ను తయారు చేసింది. దీన్ని పరీక్షించేందుకు శాస్త్రవేత్తలు ఎలుకలపై పరీక్షలు జరిపారు.మాంబాలు.. కోబ్రాలు.. కట్ల పాములతో సహా ప్రపంచంలోని దాదాపు సగం పాము జాతులకు విషాలకు సంబంధించినవి ఎలుకలకు ఎక్కించి.. అనంతరం తిమోతీ రక్తంతో తయారు చేసిన యాంటీ బాడీలను ఎలుకలకు ఇచ్చారు. ఈ క్రమంలో పాము విషాన్ని.. తిమోతీ యాంటీ బాడీలు నిర్వీర్యం చేయటాన్ని గుర్తించారు. ఇలా అన్ని రకాల విషాలను నిర్వీర్యం చేసే యాంటీబాడీల మిశ్రమాన్నిశాస్త్రవేత్తలు డెవలప్ చేశారు. అయితే.. దీన్ని మనుసులపై ప్రయోగించటానికి కొన్నేళ్లు పడుతుందని చెబుతున్నారు. ఎలుకలపై జరిపిన ఈ పరీక్షలు తర్వాతి కాలంలో కుక్కలపై పరీక్షిస్తారు.ఇప్పటివరకు పాము విషానికి విరుగుడు యాంటీ బాడీలను గుర్రాలు.. గొర్రెల నుంచి తయారు చేసేవారు. పాము విషాన్ని వీటిల్లోకి ఎక్కించి.. వాటి బాడీలో తయారయ్యే యాంటీ బాడీలను సేకరించి మందులు తయారు చేసేవారు. ఇప్పటివరకు ఇదే పాము విషానికి విరుగుడుగా భావించేవారు. అయితే.. ఈ తరహా యాంటీ వెనమ్ బాధితులకు కొన్నిసార్లు దుష్ఫలితాలు ఇచ్చే ప్రమాదం ఉంది. తిమోతీ రక్తంతో తయారు చేసిన యాంటీ బాడీలు ఈ సమస్యకు పరిష్కారంగా భావిస్తున్నారు. అయితే.. ఈ పరిశోధనలు తుదిరూపునకు చేరుకోవటానికి కొన్నేళ్లు పడుతుందని చెబుతున్నారు.

# టీమిండియాకు షాక్ ఇచ్చిన శ్రీలంక.. ట్రై సిరీస్ లో భారత మహిళలకు తొలి ఓటమి



**హైదరాబాద్ పెన్ పవర్:** వన్డే ట్రై సిరీస్‌లో భాగంగా భారత మహిళల జట్టుకు తొలి ఓటమి ఎదురైంది. ఆదివారం (మే 4) శ్రీలంక మహిళలతో జరిగిన మ్యాచ్ లో 3 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. కొలంబోలోని ప్రేమ దాస్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో భారీ ఛేజింగ్ లో శ్రీలంక అద్భుతంగా ఆడింది. నీలాక్షి డిసిల్వా (56), హర్షిత్ సమర విక్రమ (53) హాఫ్ సెంచరీలతో శ్రీలంక 3 వికెట్ల తేడాతో టీమిండియాపై గెలిచి షాక్ ఇచ్చింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో శ్రీలంక 49.1 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసి గెలిచింది.

276 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో శ్రీలంక ఓపెనర్లు తొలి వికెట్ కు 31 పరుగులు జోడించి పర్వాలేదనిపించారు. ఈ దశలో హర్షిత్ సమారా విక్రమే, గుణరత్నే రెండో వికెట్ కు 78 పరుగులు జోడించి పరిస్థితిని చక్కదిద్దారు. 151 పరుగులకు 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడినట్టు కనిపించిన లంక ఆ తర్వాత అద్భుతంగా రాణించారు. నీలాక్షి డిసిల్వా (56), హర్షిత్ సమర విక్రమ (53) హాఫ్ సెంచరీలతో జట్టును ముందుండి నడిపించారు. చివర్లో సంజీవని, కుమారి కీలక భాగస్వామ్యం నెలకొల్పి శ్రీలంకకు విజయాన్ని అందించారు. భారత స్పిన్నర్ స్నేహ్ రాణా 45 పరుగులకు 3 వికెట్లు పడగొట్టి మరోసారి రాణించింది.

అంతకముందు మొదట బ్యాటింగ్ చేసిన టీమిండియా 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 275 పరుగులు చేసింది. వికెట్ కీపర్-బ్యాటర్ రిచా ఘోష్ 48 బంతుల్లో 5 బౌండరీలు మరియు మూడు సిక్సర్లతో 58 పరుగులు చేసి భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (30), ప్రతీకా రావల్ (35), జెమిమా రోడ్రిగ్స్ (37) కూడా మంచి సహకారం అందించారు. శ్రీలంక బౌలర్లలో సుగంధిక కుమారి, కెప్టెన్ చమరి అథపత్తు చెరో మూడు వికెట్లు పడగొట్టారు.

# రియాన్ పరాగ్ పోరాటం వృథా.. ఒక్క పరుగు తేడాతో కోల్‌కతా విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 18 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఐదో విజయం సాధించింది. సొంతగడ్డపై రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఒక్క పరుగు తేడాతో గెలిచింది. తొలుత కోల్‌కతా 4 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో రాజస్థాన్ 8 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. రాజస్థాన్ బ్యాటర్లలో కెప్టెన్ రియాన్ పరాగ్ (95బీ 45 బంతుల్లో 6 ఫోర్లు, 8 సిక్సలు) పోరాటం వృథా అయింది. యశస్వి జైస్వాల్ (34బీ 21 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్), హెట్‌మయర్ (29బీ 23 బంతుల్లో) రాణించారు. వైభవ్ సూర్యవంశీ (4), కునాల్ సింగ్ రాథోడ్ (0), ధ్రువ్ జురెల్ (0), వానిందు హసరంగ (0) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 2, మొయిన్ అలీ 2, హర్షిత్ రాణా 2, వైభవ్ అరోరా ఒక వికెట్ పడగొట్టారు.

తొలుత కోల్‌కతా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకోగా.. ఆండ్రీ రస్సెల్ (57లిబీ 25 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సలు) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. అంగ్‌క్రిష్ రఘువంశీ (44బీ 31 5 ఫోర్లు), రెహ్మానుల్లా గుర్బాజ్ (35బీ 25 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్సలు), అజింక్య రహానె (30బీ 24 బంతుల్లో 1 ఫోర్, 2 సిక్సలు) రాణించారు. చివర్లో రింకు సింగ్ (19లిబీ 6 బంతుల్లో) మెరుపులు మెరిపించాడు. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, యుధ్విర్ సింగ్, మహీశ్ తీక్షణ, రియాన్ పరాగ్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

# పాక్ లీగ్ వదిలి మన దగ్గరకి: మ్యాక్స్ వెల్ స్థానంలో ఆసీస్ విధ్వంసకర ఆటగాడు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 సీజన్ లో గాయపడిన గ్లెన్ మ్యాక్స్ వెల్ స్థానంలో పంజాబ్ కింగ్స్ రీప్లేస్ మెంట్ ప్రకటించింది. మిగిలిన మ్యాచ్‌లకు మ్యాక్స్ వెల్ స్థానంలో పంజాబ్ కింగ్స్ ఆస్ట్రేలియా ఓపెనర్ మిచెల్ ఓవెన్‌ను ఎంపిక చేసుకుంది. ఈ ప్రకటనను ఇండియన్ ప్రీమియర్ లీగ్ తన %ఠ% (గతంలో ట్విట్టర్) హ్యాండిల్ ద్వారా అధికారికంగా ధృవీకరించింది. ప్రస్తుతం పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో పెషావర్ జల్మీ తరపున ఆడుతున్న ఓవెన్ రూ. 3 కోట్లకు పీబీకేఎస్‌లో చేరనున్నాడు. ఐపీఎల్ లో అవకాశం రావడంతో ఓవెన్ పాకిస్థాన్ సూపర్ లీగ్ వదిలేసుకోనున్నాడు.


" చేతి వేలి గాయం కారణంగా ఐపీఎల్ 2025 మిగిలిన మ్యాచ్‌లకు గ్లెన్ మాక్స్‌వెల్ దూరంగా ఉండటంతో, అతనికి బదులుగా పంజాబ్ కింగ్స్ (%ాదీఖూ%).. ఆల్ రౌండర్ మిచ్ ఓవెన్‌ను ఎంపిక చేసింది" అని %ఖూ% అధికారిక ప్రకటనలో తెలిపింది. మిచెల్ ఓవెన్ 2024-25లో బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్)లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. హెూబర్ట్ హరికేన్స్ తరపున 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్‌తో 452 పరుగులు చేశాడు. బిగ్ బాష్ లీగ్ ఫైనల్లో ఓవెన్ కేవలం 42 బంతుల్లో 108 పరుగులు చేసి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్ లో 11 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. బిగ్ బాష్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసి సంచలనం సృష్టించాడు. ఈ సీజన్ లో మ్యాక్స్ వెల్ దారుణమైన ఆటతో నిరాశరపరిచాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున గత సీజన్ లో ఒక్క మెరుపు ఇన్నింగ్స్ కూడా లేకపోగా ప్రతి ఇన్నింగ్స్ లో ఘోరంగా విఫలమయ్యాడు. మెగా ఆక్షన్ లో పంజాబ్ అతన్ని నమ్మి రూ. 4.2 కోట్లకు తీసుకుంటే గుజరాత్ టైటాన్స్ తో జరిగిన తొలి మ్యాచ్ లోనే డకౌటయ్యాడు. ఆడిన తొలి బంతికే సాయి కిషోర్ ఫ్యాన్స్ రివర్స్ స్వీప్ ఆడి ఎల్బీడబ్ల్యూ రూపంలో వికెట్ సమర్పించుకున్నాడు. ఓవరాల్ గా 6 ఇన్నింగ్స్‌లలో కేవలం 48 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్ లో 4 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్ లో పంజాబ్ కింగ్స్ ఆడిన 10 మ్యాచ్ ల్లో 13 పాయింట్లతో ప్రస్తుతం నాలుగో స్థానంలో నిలిచింది.

# దేవర2కు ఆ మార్పులు చేయాల్సిందే

RRR వంటి సంచలన పాన్ ఇండియా మూవీతో ఎన్టీఆర్ వరల్డ్ వైడ్‌గా భారీ పాపులారిటీని దక్కించుకున్నాడు. ఈ మూవీలో ఎన్టీఆర్ నటనకు ముగ్ధులైన హాలీవుడ్ డైరెక్టర్స్ కొందరు తనతో సినిమా చేయడానికి ఆసక్తిగా ఉన్నామని కూడా స్టేట్మెంట్‌లు ఇవ్వడం తెలిసిందే. ఇదిలా ఉంటే ఈ మూవీ తరువాత ఎన్టీఆర్ నటించిన భారీ యాక్షన్ డ్రామా - దేవర - . స్టార్ డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించారు. రెండు భాగాలుగా తెరపైకి రానున్న ఈ మూవీ ఫస్ట్ పార్ట్ గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రేక్షకు ముందుకొచ్చింది.అయితే RRRమ్యాజిక్‌ని మాత్రం రీక్రియేట్ చేయలేకపోయింది. ఒక విధంగా చెప్పాలంటే RRRతో ఎన్టీఆర్ దక్కించుకున్న క్రేజ్‌ని - దేవర- తగ్గించిందని చెప్పక తప్పదు. ఎన్టీఆర్ లాంటి పవర్ హౌస్‌ని - దేవర- లో కొరటాల శి కరెక్ట్‌గా వాడుకోలేదని, ఆడియన్స్‌తో పాటు సగటు సినీ లవర్ కోరుకున్న విధంగా ఎన్టీఆర్‌ని ప్రజెంజ్ చేయడంతో దర్శకుడు కొరటాల ఫెయిల్ అయ్యారని కామెంట్‌లు వినిపించాయి. సినిమాలో పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో ఎన్టీఆర్‌ని ప్రజెంట్ చేయకపోవడమే దీనికి ప్రధాన కారణంగా నిలచింది.ఇవన్నీ దృష్టిలో పెట్టుకున్న కొరటాల శివ పార్ట్ 2 విషయంలో ఇలాంటి తప్పులకు ఛాన్స్ ఇవ్వకూడదని గట్టిగా ప్లాన్ చేస్తున్నాడట. క్యాస్టింగ్ విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్న కొరటాల కథని మరింత పవర్‌ఫుల్‌గా మార్చి ఏదీ మిస్సవకుండా తెరపైకి తీసుకురావాలనుకుంటున్నాడట. ఇప్పటికే కథలో భారీ మార్పులు చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా ఆ మార్పులకు తగ్గట్టుగానే క్రేజీ ఆర్టిస్ట్‌లని కూడా రంగంలోకి దించబోతున్నట్టుగా తెలుస్తోంది.దేవర పార్ట్ 1కు మరింత పవర్ ఫుల్‌గా పార్ట్ 2ని తెరపైకి తీసుకురానున్న కొరటాల శివ రెండవ భాగాన్ని వచ్చే ఏడాది సెట్స్ పైకి తీసుకెళుతున్నారట ఈ విషయాన్ని హీరో కల్యాణ్ రామ్ ఇటీవల వెల్లడించారు. ఈ మూవీని యువ సుధా ఆర్ట్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై సుధాకర్ మిక్కిలినేని, నందమూరి కల్యాణ్‌రామ్ భారీ స్థాయిలో నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు ప్రస్తుతం జరుగుతున్నాయి. అన్ని పక్కా కుదిరిన తరువాత %-%దేవర పార్ట్ 2%-%కు సంబంధించిన అప్ డేట్‌ని మేకర్స్ అధికారికంగా వెల్లడించే అవకాశం ఉందని తెలిసింది.

**పోస్ట్ ప్యాక్ అప్ షాట్‌లో కియారా అద్వానీ మెరుస్తోంది**





**రెడ్ డ్రెస్‌లో పాలక్ తివారీ లిఫ్ట్ సెల్ఫీ వైరల్ అయ్యింది**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com